RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 160, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 20 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు



- కేసీఆర్ ను ట్రంప్ తో పోల్చిన రేవంత్
- ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరిక
- ప్రజలు కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపారని వ్యాఖ్య

తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్ హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో మిగతా.. 2లో

## వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ: ప్రధాని మోదీ




టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ

వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి

అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు చేస్తున్నామన్న మంత్రి అశ్విని వైష్ణవ్

గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య

## సీబీఐ చేతికి మరో కీలక కేసు, టార్గెట్ ఫిక్స్ - రేవంత్ సంచలనం..!?




తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గులాబీ ముఖ్యులే లక్ష్యంగా సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు పైన నివేదిక పై ప్రత్యేక అసెంబ్లీ భేటీలో చర్చించి..సీబీఐకి అప్పగించిన ప్రభుత్వం.. ఇప్పుడు తాజాగా మరో కీలక కేసును అదే సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ముఖ్యుల పైన పలు ఆరోపణలు ఉన్నాయి.

## యూరియా కొరత అంశంపై చర్చకు సిద్ధం : మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి : : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో యూరియా సమస్యపై తీవ్ర వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు, ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య యూరియా సహా రైతు సమస్యలపై జోరుగా చర్చ జరిగింది. రైతులకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్చించడానికి సిద్ధంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.అయితే, యూరియా సమస్యలపై చర్చ జరగాలని వైఎస్సార్సీపీ సభ్యులు తీవ్రంగా పట్టుబడుతూ తీర్మానం తీసుకున్నారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మిగతా.. 2లో

## ఏపీలో మారిన దసరా సెలవుల తేదీలు.. మంత్రి లోకేశ్ కీలక ప్రకటన




ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం

రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు

ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన

## ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలపై ఈసీ వేటు!

## 474 పార్టీలను తొలగించిన కేంద్ర ఎన్నికల సంఘం




నిబంధనలు ఉల్లంఘించిన పార్టీలపై ఈసీ కఠిన చర్యలు

రెండో దశలో మరో 474 పార్టీల నమోదు రద్దు

ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే ప్రధాన కారణం

రెండు నెలల్లో మొత్తం 808 పార్టీల తొలగింపు

దేశంలో ప్రస్తుతం 2,046 గుర్తింపు లేని పార్టీలు

## ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యంగా.. త్వరలో పటిష్ట కార్యాచరణ



ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యాచరణ

రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయి ప్రణాళిక వెల్లడి

రాజకీయ నాయకుల నుంచే మార్పు మొదలవ్వాలని పిలుపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రం గా మార్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వే స్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం త్వర లోనే ఒక పటిష్టమైన కార్యాచరణ మిగతా.. 2లో

# 'ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా పరవాలేదు అలా అయితే రేపే సభకు వస్తా'

వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వైఎస్ జగన్ సమావేశం - అనర్హత వేటు వ్యాఖ్యలపై స్పందన

- "చంద్రబాబు ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో విఫలమైంది.
- సభలో మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తే సభకి వస్తానంటూ చెప్పారు.
- వాస్తవానికి ఒక ఎమ్మెల్యేకు ఇచ్చినంత సమయం మాత్రమే ఇస్తారు.
- అలా అయితే ప్రజా సమస్యలను సవివరంగా ఎలా చెప్పగలం?
- వైఎస్సార్‌సీపీ పెట్టిన మెడికల్ కాలేజీలు ప్రజలకు చెందిన తరతరాల ఆస్తి, చంద్రబాబు వాటిని అమ్మేస్తున్నారు.
- ఇక్కడ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించాం"




వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాసనసభ, మండలిలో పార్టీ వ్యూహాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన ఆయన, సభలో మాట్లాడేందుకు తగిన సమయం ఇస్తే సభకి వస్తానంటూ చెప్పారు.

## కొత్త మద్యం బ్రాండ్లు సిద్ధం - అమ్మకాలు, ధరలపై కొత్త ఫార్ములా..!!




- అమ్మకాల పైన కొత్త ఫార్ములా అమలుకు వీలుగా ప్రతిపాదనలు
- కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే ఈ ఎన్డీపీఎల్ బాధ తగ్గుతుందనే అభిప్రాయం వ్యక్తం
- ప్రభుత్వం మద్యం వ్యవహారంలో ఆచి తూచి వ్యవహరిస్తోంది

# భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం

- తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుంది
- రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉంది
- రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించాం.
- ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ఆ దేశానికే ఎక్కువగా నష్టం చేకూర్చేలా ఉన్నాయి
- వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉంది.
- తమ ప్రభుత్వం మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తోంది.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ 9 న ఆవిష్కరణ




ప్రపంచంలో అగ్రభాగాన నిలపాలన్న బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, అవసరమైన భద్రత ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా PAFI India ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో మిగతా.. 2లో

## బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది




మమ్మల్ని అణచివేయాలని చూస్తే ఊరుకోం

వరంగల్ డిక్లరేషన్ ప్రకటించిన తీన్మార్ మల్లన్న

దిశ, వరంగల్ బ్యూరో: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా కామారెడ్డి డిక్లరేషన్ పట్టించుకోలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆరోపించారు. హన్మకొండలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వరంగల్ డిక్లరేషన్ ప్రకటించారు. పది అంశాలను మిగతా.. 2లో

## నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకరే తేలుస్తారు



- విలేకరులు అడిగిన ప్రశ్నకు కడియం శ్రీహరి సమాధానం
- సుప్రీం కోర్టు తీర్పుపై స్పీకర్ తమకు నోటీసులు ఇచ్చారన్న కడియం
- తాను సమాధానం ఇచ్చాక తన పార్టీ ఏదో స్పీకర్ తేలుస్తారని వ్యాఖ్య
- కేసీఆర్ గతంలో 36 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని రాజీనామా చేయించలేదని విమర్శ
- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి.

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నానో అసెంబ్లీ స్పీకర్ చెప్పాలని వ్యాఖ్యానించారు. హన్మకొండలో నిర్వహించిన మిగతా.. 2లో

# ఏపీలో మారిన దసరా సెలవుల తేదీలు.. మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలపై ఈసీ వేటు! 474 పార్టీలను తొలగించిన కేంద్ర ఎన్నికల సంఘం

దేశంలో కేవలం కాగితాలకే పరిమితమైన రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కొరడా ఝుళిపించింది. నిబంధనలను పాటించని వందలాది పార్టీలపై కఠిన చర్యలు తీసుకుంది. గత రెండు నెలల వ్యవధిలోనే ఏకంగా 808 రిజిస్టర్ అయి గుర్తింపు లేని రాజకీయ పార్టీల నమోదును రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.ఈ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 9న తొలి దశలో 334 పార్టీల నమోదును ఈసీ రద్దు చేసింది. రెండో దశ చర్యల్లో భాగంగా, శుక్రవారం మరో 474 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఆరేళ్లుగా వరుసగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడం, ఇతర నిబంధనలను ఉల్లంఘించడమే ఈ నిర్ణయానికి కారణమని స్పష్టం చేసింది. తాజాగా తీసుకున్న చర్యలతో కలిపి మొత్తం తొలగించిన పార్టీల సంఖ్య 808కి చేరింది. ఈసీ తాజా ప్రక్షాళనతో, దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపు లేని పార్టీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ చర్యలతో గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య 2,046కి తగ్గింది.

## కొత్త మద్యం బ్రాండ్లు సిద్ధం - అమ్మకాలు, ధరలపై కొత్త ఫార్ములా..!!

మందుబాబులకు గుడ్ న్యూస్. కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో కొత్తగా 603 మద్యం బ్రాండ్లు ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతి కోసం కంపెనీలు వేచి చూస్తున్నాయి. ఇందులో ఇప్పటి వరకు రాష్ట్రంలో వినియోగం లో లేని జాతీయ - అంతర్జాతీయ బ్రాండ్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బ్రాండ్ల ఎంట్రీ వేళ ఫీజులు.. అమ్మకాల పైన కొత్త ఫార్ములా అమలుకు వీలుగా ప్రతిపాదనలు సిద్దమైనట్లు సమాచారం. తెలంగాణలో ప్రవేశించేందుకు కొత్తగా 603 మద్యం బ్రాండ్లు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, ఇప్పటికే రాష్ట్రంలో 1956 మద్యం బ్రాండ్‌లు చలామణిలో ఉన్నాయి. కొత్తగా వేచి చూస్తున్న వాటిల్లో 603 జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు ఉన్నట్లు సమాచారం. వీటి అనుమతి కోసం సుమారు 97 కంపెనీలు ఇటు రాష్ట్ర ఎక్సైజ్.. ప్రభుత్వం చుట్టూ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇటీవల ఎక్సైజ్‌శాఖ అధికారులకు భారీగా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్డీపీఎల్) పట్టుబడింది. ఆ మద్యం సీసాల్లో లోకల్ బ్రాండ్‌లు లేని విషయాన్ని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ ఎన్డీపీఎల్‌లో అత్యధికశాతం మన దగ్గర అందుబాటులో లేని జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లే ఉంటున్నాయని ఎక్సైజ్ అధికారులు చెప్తున్నారు. దీంతో, కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే ఈ ఎన్డీపీఎల్ బాధ తగ్గుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే విధంగా కొత్తవాటికి అనుమతిస్తే.. ఒక్కో బ్రాండ్‌కు రూ.15 వేల చొప్పున అనుమతి ఫీజును వసూలు చేసే అవకాశం ఉంది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.90,45,000లు రాబడి వస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో 13 బీర్ కంపెనీలు, 51 జాతీయ లిక్కర్ కంపెనీలు, 27 విదేశీ లిక్కర్ కంపెనీల నుంచి 86 రకాల బీర్ బ్రాండ్‌లు, 770 రకాల ఇండియన్ లిక్కర్ బ్రాండ్‌లు, 1091 విదేశీ లిక్కర్ బ్రాండ్‌లు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో కొత్తగా బీర్లు, మద్యం సరఫరా చేయాలనుకునే కంపెనీల కోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. వాటిల్లో కొన్ని కంపెనీలు ఇప్పటికే 603 రకాల బ్రాండ్‌లను ప్రవేశపెట్టేందుకు అనుమతుల కోసం తిరుగుతున్నాయి. ప్రభుత్వం మద్యం వ్యవహారంలో ఆచి తూచి వ్యవహరిస్తోంది. దీంతో.. ఇప్పుడు ప్రభుత్వం ఈ బ్రాండ్లకు అనుమతి ఎప్పుడు ఇస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది.

## బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది

మొదటి పేజి తరువాయి

ఎజెండాగా పెట్టుకుని ముందుకు పోతున్నామన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను జాతిపితగా గుర్తించాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని రెండో అంశంగా పెట్టుకున్నామన్నారు. బీసీలకు ప్రతి సంవత్సరం లక్ష కోట్లు బడ్జెట్ గా పెట్టాలని కామన్ మినిమంలో పెట్టామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు ఖర్చుచేస్తామని చెప్పి కనీసం రెండువేల కోట్లు పెట్టలేదన్నారు. బీసీలను మోసం చేశారన్నారు. బీసీలలో భూమిలేని కుటుంబాలు 16 లక్షల ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే రెండు ఎకరాలు ఇస్తామన్నారు. మేము ఎవ్వరికి శత్రువులం కాదన్నారు. మా పార్టీలో అందరికి స్థానం ఇస్తామన్నారు. అగ్రవర్ణ పేదలను ఆదుకుంటామని, వారందరికీ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. సచార్ కమిటీ ఆధారంగా ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని, మహిళకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వరంగల్ ను రెండో రాజధానిగా తాము అధికారంలోకి వస్తే చేస్తామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ 26 అంశాలు ప్రకటించి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను, బీసీ ఉద్యోగులను అణచివేయాలని చూస్తే ఊరుకోమన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తామన్నారు.

## నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకరే తేలుస్తారు

మొదటి పేజి తరువాయి



మీడియా సమావేశంలో ఒక విలేకరి "మీరు ఏ పార్టీలో ఉన్నారు?" అని ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు. కడియం మాట్లాడుతూ, "ఇందులో దాచుకోవడానికి ఏమీ లేదు. మేం పార్టీ ఫిరాయించామని సుప్రీంకోర్టుకు వెళితే అక్కడ తీర్పు వచ్చింది. ప్రస్తుతం ఆ తీర్పు స్పీకర్ పరిధిలో ఉంది. వారే దీనిపై నిర్ణయం తీసుకోవాలి. స్పీకర్ తమకు నోటీసు ఇచ్చారు. ఆ నోటీసులకు సమాధానం చెప్పిన తర్వాత స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. ఆ తర్వాత స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంది కాబట్టి నేను మాట్లాడదలుచుకోలేదు. నేను పార్టీ గురించి మాట్లాడటం లేదు, ఫిరాయింపుల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. అయితే నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకర్ తేల్చాలి" అని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళుతున్నామని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని చెరువుల పూడిక తీసి మరమ్మతులు చేసి సాగునీరు అందించినట్లు ఆయన వెల్లడించారు. రేవంత్ రెడ్డి సహకారం వల్లే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలతోనే ఉంటానని, ప్రజల కోసం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని, అలా చేర్చుకున్న వారిలో ఇద్దరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్‌లో చేరిన వారు ఎవరూ రాజీనామా చేయలేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలకు ఇప్పుడు విలువలు గుర్తుకు వచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ సొంత నియోజకవర్గంలోనే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక రైతులు ఆయనపై పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించి, తమ నిరసనను వినూత్నంగా తెలియజేస్తున్నారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేయడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ పరిణామాలపై వరంగల్‌లో కడియం శ్రీహరి స్పందించారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొనే తాను కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. "ఎన్నికల్లో ప్రజలకు అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చాను. వారు నన్ను నమ్మి గెలిపించారు. కానీ, బీఆర్ఎస్ ఓడిపోవడంతో నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని భావించాను. అందుకే అధికార పార్టీతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అనుకున్నాను" అని ఆయన వివరించారు. గత ఏడాదిన్నరగా కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని, తన విజ్ఞప్తి మేరకు దేవాదుల కాల్వల మరమ్మతులకు, ఇతర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచి నిధులు కూడా మంజూరు చేశారని కడియం శ్రీహరి తెలిపారు. అయితే, ఆయన వివరణతో బీఆర్ఎస్ శ్రేణులు ఏకీభవించడం లేదు. కడియం ప్రజాతీర్పును అవమానించారని, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని రైతులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికంగా కడియం శ్రీహరిపై ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది.

# భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం

మొదటి పేజి తరువాయి




ముఖ్యమంత్రి గారు ప్రసంగించారు. పారిశ్రామిక రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి లక్ష్యాలపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ 9 న ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పునరుద్ఘాటించారు. లక్ష్య సాధన దిశగా పయనిస్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. "పారదర్శకమైన పరిపాలన అందించడానికి రాజకీయ సంకల్పం కావాలి. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలన్నదే మా ఆలోచన. దేశంలోనే యువ రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించాం. రాష్ట్రాన్ని భౌగోళికంగా మూడు ప్రాంతాలు.. కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజన చేశాం. కోర్ అర్బన్ ప్రాంతంలో కోటి మంది నివసిస్తున్నారు. కోర్ అర్బన్ ప్రాంతం సేవా రంగానికి వినియోగించాలని ఈ ప్రాంతంలోని కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నాం. సెమీ అర్బన్ ప్రాంతాన్ని తయారీ రంగం కోసం ప్రత్యేక జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించాం. తెలంగాణలో అభివృద్ధికి తగినట్లు 70 కి.మీ ఉన్న మెట్రోను 150 కి.మీ పొడిగించాలని నిర్ణయించాం. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారు.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తాం. అందుకు మూసీ నది పునరుజ్జీవంపై దృష్టి సారించాం. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నాం. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయి. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించాం. రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానత కల్పిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాలను తెలంగాణలో కఠినంగా నియంత్రిస్తున్నాం. వాటి నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తమ ప్రభుత్వం మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తోంది. స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు ఓడ రేవు లేనందున, మచిలీపట్నం ఓడ రేవుతో అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణ నుంచి జరుగుతోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ఆ దేశానికే ఎక్కువగా నష్టం చేకూర్చేలా ఉన్నాయి.." అని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చా గోష్టిలో %ౄాఖీ×% అధ్యక్షుడు చేతన్ కృష్ణ గారు, సెల్ కాన్ గ్రూప్ చైర్మన్ గురుస్వామి నాయుడు గారు, గోద్రేజ్ కార్పొరేట్ ఎఫైర్స్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి గారు, పాల్గొన్నారు. కార్యక్రమానికి బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ అశోక్ భట్టాచార్య గారు మాడరేటర్‌గా వ్యవహరించారు.

## ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యంగా.. త్వరలో పటిష్ట కార్యాచరణ

మొదటి పేజి తరువాయి

ప్రణాళికను తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్లాస్టిక్ మన జీవితాల్లో భాగమైపోయిందని, దీనికి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతోందని, మైక్రో, నానో రూపాల్లో ఇది పశువుల కడుపులోకి, చివరికి పసికందుల రక్తంలోకి కూడా చేరుతోందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రెండు, మూడు నెలల్లో ఒక సమగ్ర కార్యాచరణతో ముందుకొస్తామని స్పష్టం చేశారు.ప్లాస్టిక్‌పై పోరాటం రాజకీయ నాయకుల నుంచే మొదలుకావాలని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్న కార్యక్రమాలకు కూడా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, దీనికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం విజయవంతంగా అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ ఉద్యమంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి, గాజు సీసాల్లో నీటిని అందిస్తున్నట్లు ఉదహరించారు. 'నిర్మల్ గ్రామ పురస్కారం' తరహాలో ప్లాస్టిక్ రహితంగా మారే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బయోడీగ్రేడబుల్ ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు, సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను, పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చిస్తామని పవన్ కల్యాణ్ సభకు తెలిపారు.ం

## 'ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా పరవాలేదు అలా అయితే రేపే సభకు వస్తా'

మొదటి పేజి తరువాయి

జగన్ మాట్లాడుతూ, "ఎమ్మెల్యేలందరితోపాటు మీకూ సమయం ఇస్తామంటున్నారు. కానీ వాస్తవానికి ఒక ఎమ్మెల్యేకు ఇచ్చినంత సమయం మాత్రమే ఇస్తారు. అలా అయితే ప్రజా సమస్యలను సవివరంగా ఎలా చెప్పగలం? రెండు మూడు అంశాలపై ఇటీవల ప్రెస్‌మీట్ పెట్టి ప్రజెంటేషన్ ఇచ్చాను. దానికి గంటపైనే పట్టింది. అలా సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తారా?" అని ప్రశ్నించారు. అయితే, సభకు రండి మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్ చెబుతున్నారని కొందరు ఎమ్మెల్యేలు ప్రస్తావించగా, జగన్ దీనిపై స్పందించారు. "మీరు వెళ్లి స్పీకర్‌ని కలిసి అడగండి. ఆయన తగిన సమయం ఇస్తామంటూ హామీ ఇస్తే రేపే సభకు వస్తాను. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా పరవాలేదు. కానీ పూర్తి స్థాయి సమయం తప్పనిసరి" అని అన్నారు. సభకు దూరం - ప్రెస్?మీట్? ప్రజా సమస్యలను లోతుగా వివరించేందుకు అసెంబ్లీలో సరైన అవకాశం లేకపోవడం వల్లే ప్రెస్?మీట్?లు పెట్టి మాట్లాడుతున్నట్లు జగన్? తెలిపారు. "చెప్పేది వేరు చేసేది వేరే. సభకు వస్తే మాట్లాడే అవకాశం ఇస్తామని చెబుతారు. కానీ వాస్తవంగా సమయం ఇవ్వరు. అందుకే ఇక్కడ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించాం" అని ఆయన అన్నారు. అలాగే, ప్రతిపక్ష హోదా ఇవ్వడాన్ని కోర్టులో సవాలు చేశామని, కానీ స్పీకర్ కోర్టు సమన్లకు కూడా సమాధానం ఇవ్వడం లేదని ఆరోపించారు. అనర్హత వేటు మాటలపై స్పందన: "60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేస్తామని చెబుతున్నారు. కానీ చంద్రబాబు సభకు రాకపోయినా వేటు పడిందా? మనం గవర్నర్ ప్రసంగానికి, ఉమ్మడి సమావేశానికి హాజరవుతున్నాం. సభకు హాజరైనట్లు గవర్నరే సాక్ష్యం" అని జగన్ స్పష్టం చేశారు. అలాగే, తన వల్ల ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లడం ఆగాల్సిన అవసరం లేదని తెలిపారు. "ఎవరైనా వెళ్లాలనుకుంటే వెళ్లొచ్చు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముందుకు వచ్చి ఎమ్మెల్యేలని సభకు తీసుకెళ్లాలని అనుకుంటే నేను ఆపను" అని పేర్కొన్నారు.

**మండలిలో బలం - పోరాటానికి పిలుపు:**

జగన్ ఎమ్మెల్సీలకు ప్రత్యేక సూచనలు చేశారు. "శాసనమండలిలో మన బలం ఎక్కువ. ప్రజా సమస్యలపై గట్టిగా మాట్లాడి, రాజీపడకుండా పోరాడండి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలి, ఈ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు. వైఎస్సార్‌సీపీ పెట్టిన మెడికల్ కాలేజీలు ప్రజలకు చెందిన తరతరాల ఆస్తి, చంద్రబాబు వాటిని అమ్మేస్తున్నారు. దీన్ని కచ్చితంగా అడ్డుకోవాలి, ప్రజలతో కలిసి పోరాటం చేయాలి. రాజకీయంగా ఎదిగేందుకు ఇది మంచి అవకాశం. ఎవరు ఎంత చురుకుగా పనిచేస్తున్నారో గమనిస్తున్నాను." అని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడుతూ, "చంద్రబాబు ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో విఫలమైంది. లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలకు కనీసం చేయాల్సినవి చేయడం లేదు. ప్రజలు ప్రభుత్వం ఉందా లేదా అనే సందేహంలో ఉన్నారు" అని విమర్శించారు. శాసనసభలో అవకాశాలు లేకపోయినా, మండలిలో పోరాటం కొనసాగించాలని జగన్ తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ప్రజా సమస్యలపై గట్టిగా నిలబడాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ: ప్రధాని మోదీ




దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు. దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

## సీబీఐ చేతికి మరో కీలక కేసు, టార్గెట్ ఫిక్స్ - రేవంత్ సంచలనం..!?

మొదటి పేజి తరువాయి

దీంతో, ఈ కేసును సీబీఐకి అప్పగించటం ద్వారా రేవంత్ కొత్త వ్యూహం అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కేసును సీబీఐకి అప్పగించిన రేవంత్.. మరో కేసు అప్పగింత పైన దాదాపు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు.ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులో భాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన అధికారులు తాజాగా ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. దీంతో, ఈ కేసును సీబీఐకి అప్పగించటం పైన రేవంత్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. అందులో పలువురు ముఖ్యులు ఉన్నట్లు ప్రచారం సాగింది. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయ్యారు. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హాయంలో ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు గుర్తించిన వారికి సిట్ నోటీసులు ఇచ్చింది. వారి నుంచి సమాచారం సేకరించింది. కాగా, నాటి ప్రభుత్వంలోని ముఖ్యులు.. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారి ఫోన్లు నాడు ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాజకీయంగా ఈ వ్యవహారం లో బీఆర్ఎస్ ను కాంగ్రెస్, బీజేపీ నేతలు టార్గెట్ చేసారు. గతంలో పలువురు బీజేపీ నేతలు సైతం ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేసారు. దీని పైన మంత్రివర్గ సహచరులతో చర్చించిన తరువాత సీఎం రేవంత్ ఈ కేసు సీబీఐకి అప్పగింత పైన తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

మొదటి పేజి తరువాయి

పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు కొనసాగవు. వాళ్లు రాత్రి కలలో అనుకున్నది పగలు అమలు చేస్తుంటారు. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీ తన మిత్రుడు అంటారు, మరుసటి రోజే భారత్‌పై 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరిస్తారు" అని విమర్శించారు. భవిష్యత్తులో భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే నష్టపోయేది అమెరికానే అని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న నాన్-ఈవీ బస్సులను పూర్తిగా గ్రామాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. అలాగే, హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని, ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన 'ఈగల్ స్క్వాడ్' సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇటీవల విడుదలైన పోలీస్ ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## యూరియా కొరత అంశంపై చర్చకు సిద్ధం: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటి పేజి తరువాయి



వైఎస్సార్సీపీ తీర్మానాన్ని తిరస్కరించారు. ఈ అంశంపై మరో రోజు స్వల్పకాలిక చర్చను నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అయితే, వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనలను తగ్గించకపోవడంతో సభను 10 నిమిషాల పాటు వాయిదా వేసి, తదుపరి సమావేశం ప్రారంభించినప్పటికీ ఆందోళనలు కొనసాగడం గమనార్హం. యూరియా సమస్యపై చర్చ ఎందుకు వాయిదా పడిందని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. గతంలో రైతులు రోడ్డెక్కిన సంఘటనలు ఉన్నా అవి ఎప్పుడు ఎలా జరిగాయో తెలుసుకోవాలని చెప్పారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, సభలో యూరియా సమస్య అజెండా ప్రకారం చర్చకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చ నుంచి పారిపోవడం లేదని, గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు తెలియజేయడం అవసరం అని అన్నారు. రైతుల సమస్యలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పారు. చివరగా, బీఏసీ సమావేశంలో ఈ సమస్యపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుందామని మండలి ఛైర్మన్ ప్రకటించారు. బెల్టు షాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై చర్చ: ఇక మద్యం కుంభకోణం, బెల్టు షాపులు, నకిలీ మద్యం అమ్మకాలపైనా శాసనమండలిలో ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు, బెల్టుషాపులు నకిలీ మద్యం అమ్మకాలపై ప్రస్తావన చేశారు. శాసన మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలైన తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి ఇచ్చిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో వైఎస్సార్సీపీ నేతల విమర్శలు సిగ్గుచేటు అని అభిప్రాయపడ్డారు. "మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతున్నది, త్వరలో వాస్తవాలు బయటపడతాయి. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానాలు విధిస్తున్నాం, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని పారదర్శకంగా అమలు చేస్తూ, ఇతర రాష్ట్రాలు కూడా మా విధానాన్ని అభ్యసిస్తున్నాయి. మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల మరణాల గురించి ఎక్కడా కేసు నమోదు కాలేదు" అని కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ విధంగా, యూరియా సమస్యపై రాజకీయ వాదనలు కొనసాగగా, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్చలు నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టమైంది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన టీఎస్ యుటిఎఫ్

### అప్రజాస్వామిక విధానాలు విడనాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్









ఖమ్మం, నేటి శుభోదయ ::: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మసబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గత సంవత్సర కాలంగా అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, పది రోజుల క్రితం ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చి పోరాటానికి పూనుకున్నామని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న సందర్భంలో అనివార్యంగా ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చామని తెలియజేశారు. ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ బయలుదేరిన ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల వద్ద అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలు మానుకొని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,నిరసన ఇంకా తీవ్ర రూపం దాల్చుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్లూరు, ఎర్రుపాలెం, వేంసూరు, ఏన్కూరు, చింతకాని ఇలా జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయటం ,వికలాంగులని కూడా చూడకుండా ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో మండల ఉపాధ్యక్షులు శ్రీదేవిని నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టియస్ యుటిఎఫ్ నాయకులు బానోత్ రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరరావు, బానోత్ మంగీలాల్ తదితరులు ఉన్నారు.

## మెడికల్ కళాశాలను సందర్శించి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిరసన














బాపట్ల: నేటి శుభోదయ: ది:19 -09-2025: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడు మెడిసిన్ చదవాలని ఎంతో సహృదయంతో ఆంధ్రప్రదేశ్ మొత్తం17 మెడికల్ కళాశాలను శంకుస్థాపన చేసి అందులో 8 మెడికల్ కళాశాలలను ప్రారంభించి పేద విద్యార్థులకు మెడిసిన్ విద్యను దగ్గర చేసే క్రమంలో పేద విద్యార్థులకు ఎంతో తోడ్పాటు ఇవ్వడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 కళాశాలలను మినహాయించి నిర్మాణ దశలో మిగిలి ఉన్న కళాశాలను ఉద్దేశం పూర్వకంగా ఆపేసి పేద విద్యార్థుల కలలను నిర్వీర్యం చేస్తుంది. అంతేకాకుండా నిర్మాణ దశలో ఉన్న కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుంది. దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈరోజు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, యువజన విద్యార్థి విభాగ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అందరు కలిసి బాపట్ల జిల్లా కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాలను సందర్శించి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్టల వాని పాలెం ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, వైస్ ఎంపీపీ దొంతి రెడ్డి సింధు కోటిరెడ్డి, పిట్టువారిపాలెం సర్పంచ్ మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏట్రా అశ్విని రెడ్డి, పిట్టలవానిపాలెం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల మహిళా అధ్యక్షురాలు బడుగు మాధవి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు కుంతం ప్రసన్న రాజు, మండల యువజన ఉపాధ్యక్షులు మురళి, గుమ్మడి సీతయ్య పాల్గొన్నారు

## వెల్జాల్ పల్లె దవాఖాన లో మహిళలకు చిన్నారులకు వైద్య పరీక్షలు

### మహిళలు,పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన వైద్య సేవలు




నేటిశుభోదయ/తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం పల్లె దవాఖాన లో "స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్"అనేది భారతదేశంలో మహిళలు మరియు పిల్లల ఆరోగ్యాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఒక సమగ్ర ఆరోగ్య ప్రచార కార్యక్రమం.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17, 2025న ప్రారంభమైంది, దీని లక్ష్యం కుటుంబంలో మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందించడం.జరిగిందని,కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది, దీనిని రాష్ట్రాలు మరియు జిల్లా స్థాయి అధికారులు సమీక్షించి, అమలు చేస్తున్నారు. ఆరోగ్య సేవలు: ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించబడతాయి. పాల్గొనేవారు: మహిళలు,పిల్లలు మరియు కుటుంబాలు ఈ కార్యక్రమ ప్రయోజనాలు పొందవచ్చు.కార్యక్రమ లక్ష్యాలు: కుటుంబంలో మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించడం ద్వారా మొత్తం కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం.మహిళలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు వైద్య సేవలను అందించడం.మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వడం. దేశాభివృద్ధిలో మహిళల పాత్రను బలోపేతం చేయడం జరుగుతుందని వెల్జాల్ వైద్య బృందం ఎంఎల్ఎచ్ పి సంధ్య,ఏ ఎన్ఎం సువర్ణ,సుజాత,ఆశ వర్కలు కవిత, సరస్వతి, శారద తెలిపారు.అవసరమైన వైద్య పరీక్షలు,ఆరోగ్య సేవలు,మహిళలు,చిన్నారులు, సద్వినియోగం చేసుకోగలరు.

## కిష్టారం గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.





నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 19.: సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం. ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న ఆడిటోరియం పనులను మరియు పాఠశాల క్లాసులు నిర్మాణ పనులను పరిశీలించిన. విజయకుమార్. కిష్టారం ప్రభుత్వ బిసి హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా డైట్ చార్జీలు మరియు ప్రభుత్వ పాఠశాలలు తెరిచిన వెంటనే పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కిష్టారం కాంగ్రెస్ నాయకులు ఉడత నేనీఅప్పారావు నరుకుల్ల అప్పారావు రవికుమార్ మరియు కిష్టారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వహణలో రాజకీయ జోక్యం తగదు

### భక్తుల విశ్వాసాన్ని కాపాడాలి
### కేరళ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తగదు
### ఆధ్యాత్మిక అయ్యప్ప సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలి
### ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు : టి వి పుల్లంరాజు



ఖమ్మం, నేటి శుభోదయ ::: శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారి నిత్య కైంకర్యాలు ఆచార వ్యవహారాలలో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అయ్యప్ప స్వామి పై భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఏ బి ఏ పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు శుక్రవారం కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2018 వ సంవత్సరంలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సంబంధిత కార్యకలాపాలన్నీ అనవసర రాజకీయ జోక్యంతో కొనసాగుతున్నాయని ఈ చర్య ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి సమాజాన్ని భక్తులను ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం ట్రావెన్ కోర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20వ తేదీ శనివారం శబరిమల పంబ వద్ద అగోలా అయ్యప్ప సంగమం నిర్వహించడాన్ని స్వాగతించారు. ట్రావెన్కోర్ దేవశ్వం బోర్డు 75 వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి ఏబీఏపీ కృషి చేస్తుందన్నారు. ఈ సంగమం నిర్ణయంతో అయ్యప్ప భక్త సమాజం మొత్తాన్ని ఒకే చోట చేర్చి భక్తుల అభిప్రాయాలను ఫిర్యాదులను విని వారి ఆకాంక్షలను చర్చించి నెరవేర్చడానికి ఒక వేదికగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ట్రావన్ కోర్ దేవస్వం ట్రస్ట్ బోర్డు ఆధ్యాత్మిక సేవా సంస్థలు, ట్రస్ట్ వాటాదారులతో చర్చించి నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వం, దేవస్థానం బోర్డు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని అభిప్రాయపడ్డారు . ట్రావెన్కోర్ దేవశ్వం బోర్డ్ (టిడిబి )ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి కేరళ ప్రభుత్వం ,ట్రస్ట్ బోర్డు సభ్యులు , అధికారులు , ఆధ్యాత్మిక సేవా సంఘాలతో కలిపి వేయి మందితో కమిటీ ఏర్పాటు చేశారని ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది డెలిగేట్స్ తో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక వేడుకలకు అందిన ఆహ్వానంతో సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలతో అయ్యప్ప భక్త సమాజం కోరుకునే విలువైన ఆధ్యాత్మిక సాంప్రదాయాలను గౌరవించే విధంగా శబరిమల ఆచార వ్యవహారాలకు భంగం వాటిల్లకుండా సరైన నిర్ణయాలు తీసుకొనుటకు వేదిక కావాలని ఆకాంక్షించారు.

## 'గ్రామసేవకుల న్యాయపరమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నేరవేర్చాలి'

### కోరుకొండలో గ్రామ సేవకుల నిరసన దీక్షలో డిమాండ్






కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకుని పరిష్కరించాలని కోరుతూ కోరుకొండ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రెండో రోజు కూడా మండలంలోని అన్ని గ్రామాల గ్రామ సేవకులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఈ నిరసన కార్యక్రమం ప్రారంభించారు. రెండో రోజు శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా గ్రామ సేవకులుగా రెవెన్యూ కార్యాలయంలోనూ, ఆయా గ్రామాలలోనూ నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. అయితే మాకు ఇచ్చే జీతం కేవలం 10,500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. అవి ఇంటి ఖర్చులకు సరిపోక, పిల్లలకు, పెద్దలకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా ఎటువంటి వైద్య సదుపాయాలు కూడా కల్పించుకోలేకపోతున్నామని నానా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సేవకులు ఆయా రెవెన్యూ కార్యాలయాలలో 18,19 తేదీలలో ధర్నా నిర్వహించాలని రాష్ట్ర సంఘం పిలుపుమేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శాంతియుత ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 22వ తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారి ఆమోదం మేరకు ధర్నా చేయనున్నామని అన్నారు. ఈ విషయమై అనేకమార్లు ధర్నాలు నిర్వహించామని, కానీ అధికారులు చెప్పేది మీరు పార్ట్ టైం వర్కర్స్ అని అంటున్నారు తప్పా, వయసుతో సంబంధం లేకుండా మాతో 24 గంటలు వర్క్ చేయిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో వారికి పేస్కేల్ ఇచ్చి 26 వేల రూపాయలు ఇస్తున్నారని, మాకు మాత్రం పదివేల 500 మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కుందూరి కన్నయ్య, సెక్రటరీ చికటరపు శ్రీను, వైస్ ప్రెసిడెంట్ పొట్నూరి చిన్ని బాబు, మాజీ ప్రెసిడెంట్ పట్నాల వెంకటరావు, మాజీ సెక్రటరీ కన్నాబత్తుల ధర్మరాజు, కోశాధికారి షేక్ అహ్మద్ వల్లి, ధారా లక్ష్మి, కొల్లి వెంకటరమణ, మాదాసు పద్మ, చిర్రా వీరమ్మ, మంచాల శ్రీను, చింతపల్లి వెంకటరావు, గుబ్బల తులసి, పలువురు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఎస్సి పర్యటనతో క్లౌడ్ టెక్నాలజీపై అధ్యాపకుల అవగాహన విస్తరణ















నేరెడ్ మెట్, సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ): క్లౌడ్ టెక్నాలజీని వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో అనుసంధానించే అరుదైన అనుభవాన్ని అధ్యాపకులు పొందారు. ఏఐసిటిఇ-అటల్ స్పాన్సర్ చేసిన "అన్‌లాకింగ్ క్లౌడ్ పొటెన్షియల్ - బ్రిడ్జింగ్ థియరీ అండ్ ప్రాక్టీస్ ఫర్ ఎడ్యుకేటర్స్" ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం పాల్గొన్న వారిని హైదరాబాద్‌లోని ఇస్రో జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం (ఎన్ఆర్ఎస్సి)కు తీసుకెళ్లారు. ఈ సందర్భంలో నిపుణులు వ్యవసాయం, పట్టణాభివృద్ధి, విపత్తు పర్యవేక్షణలో రిమోట్ సెన్సింగ్‌వినియోగాన్ని వివరించారు. విస్తారమైన డేటా సెట్‌లను వర్చువలైజేషన్, స్కేలబుల్ క్లౌడ్ నిల్వ సదుపాయాల ద్వారా ఎలా నిర్వహిస్తారో ప్రదర్శించారు. ఓపెన్ డేటాపోర్టల్‌లు, సహకార అవకాశాల పై అవగాహన కలిగించగా, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమమేధస్సు, జియోసైన్సెస్‌లను కలిపిన అంతరశాఖ పరిశోధనపై అధ్యాపకులు కొత్త దృక్పథాన్ని పొందారు. పెద్దస్థాయి జాతీయ ప్రాజెక్టుల్లో క్లౌడ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను రుజువు చేయడంలో ఈ పర్యటన కీలకంగా నిలిచింది. మధ్యాహ్నం అనంతరం జరిగిన సెషన్-9లో బ్లూక్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ మేనేజర్ సునీల్ కుమార్ ప్రసంగించారు. డేటా రక్షణలో ఎన్క్రిప్షన్ ప్రాముఖ్యత, బహుళ కారకాల ధృవీకరణ, యాక్సెస్ నియంత్రణలపై దృష్టి సారిస్తూ, డేటా ఉల్లంఘన, విక్రేత ఆధీనత వంటి సవాళ్లను వివరించారు. సురక్షితమైన క్లౌడ్ నిర్మాణం, సేవా-స్థాయి ఒప్పందాలు, భాగస్వామ్య బాధ్యత నమూనాలు తప్పనిసరి అని సూచించారు. రోజు చివర్లో నిర్వహించిన ప్రాక్టికల్ సెషన్‌లో పాల్గొనేవారు క్లౌడ్ ఆధారిత సాధనాలతో ప్రయోగాలు చేసి, రియల్ టైమ్ అనువర్తనాల ద్వారా తమ అభ్యాసాన్ని బలోపేతం చేసుకున్నారు.

## స్వచ్ఛత హి సేవ లో భాగంగా 3 వ వార్డు రైలపేట స్మశాన వాటిక నందు "స్వచ్ఛోత్సవ్" కార్యక్రము



బాపట్ల పురపాలక సంఘం,19-09-2025.: స్వచ్ఛత హి సేవ లో భాగంగా 3 వ వార్డు రైలపేట స్మశాన వాటిక నందు "స్వచ్ఛోత్సవ్" కార్యక్రమును కమీషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్మశాన వాటిక నందు పరిశుభ్రంగా ఉన్న పరిసరాలను, పిచ్చి మొక్కలను జెసిబి ద్వారా, పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రపరచడమైనది. ఈ కార్యక్రమం నందు మున్సిపల్ ఇంజనీర్ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్, సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'రిజిస్ట్రేషన్ సేవలలు, కార్యకలాపాలలో పాత పద్ధతులనే అవలంబించాలి'

### నూతన పద్ధతులతో పలు ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులు.
### రెండు రోజుల పెన్డౌన్ నిరసన కార్యక్రమంలో లేఖర్ల డిమాండ్.











కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యకలాపాలను పాత పద్ధతిలోనే అవలంబించాలని కోరుతూ కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు, కక్షిదారులు శుక్రవారం రెండు రోజులు పెన్డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వారి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గవర్నమెంట్ వారు ప్రవేశపెట్టిన ఓటిపి విధానం వలన, ఆటోమేటిషన్ వలన, ఒక ప్రక్క దస్తావేజు లేఖర్లు, ఓ ప్రక్క కక్షిదారులు, పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వాపోయారు. అలాగే దీనిలో స్లాట్ బుకింగ్ విధానం బాగానే ఉందని దీనిలో ఓటిపి విధానం ద్వారా భూమి కొనుగోలుదారులు, అమ్మకుందార్లు అందరికీ సెల్ ఫోన్లు లేక, సెల్ఫోన్ ఉన్నా ఓటీపీ చెప్పడం రాక, ఓటిపి చెప్తే తమ ఖాతాలు ఖాళీ అవుతాయేమోనన్న భయంతో ఓటిపిలు చెప్పడం లేదని, దాని కారణంగా సమయం వృధా అయిపోయి, రిజిస్ట్రేషన్ నిలిచిపోయి, కక్షిదారులు, దస్తావేజు లేఖర్లు పలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మైనర్ ప్రాపర్టీలు, వృద్ధులు, వచ్చి ఓటిపిలు చెప్పాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వంగా గుర్తిస్తున్న వారికి నిరుత్సాహం కలిగించకుండా అందరికీ అనువైన పద్ధతులనే అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెదపాటి భీమరాజు, బత్తుల నరసింహారావు, అనదాసు సూర్యనారాయణమూర్తి, మంచాల కృపానందం, అనదాసు శ్రీను,జాజుల రాజా, తక్కిళ్ళపాటి శ్రీనివాసరావు, పడాల నాగేశ్వరరావు, మేడిపూడి గంగాధర్, రైతులు మొలగాడ శ్రీనివాసరావు, అన్నదాసు సూర్యనారాయణ, పలువురు లేఖర్లు,రైతులు పాల్గొన్నారు.

## రాజానగరం మండలంలో బాధిత కుటుంబాల ఇళ్ళకు వెళ్లి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు అందజేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ 'బత్తుల వెంకటలక్ష్మీ'














కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: వివిధ అనారోగ్యాల దృష్ట్యా ఆసుపత్రులలో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మానవతా దృక్పథంతో చెక్కుల రూపంలో ధన సహాయం విరివిగా అందుతుండడం హర్షణీయమని 'జనసేన పార్టీ నా సేన కోసం.. నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పేర్కొన్నారు. రాజానగరం నియోజకవర్గంలో బాధితులకు ప్రభుత్వం నుండి మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శ్రీమతి వెంకటలక్ష్మి స్వయంగా వారివారి ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం కలవచర్ల గ్రామానికి చెందిన సంగీత లక్ష్మి తులసికి రూ. 1,04,157/- లు, పప్పుశెట్టి అప్పలరాజుకి రూ. 42,746/- లు, చెక్కును జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి జనసేన, తెలుగుదేశం, బిజెపి, కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబసభ్యులను పలకరించి ఈ చెక్కులను స్వయంగా అందజేశారు. రాజానగరం మండలం తూర్పు గానుగూడెం గ్రామానికి చెందిన అడపా వీర వెంకట మణికంఠ కి రూ. 1,24,335/- లు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కును జనసేన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబసభ్యులను పలకరించి ఈ చెక్కులను స్వయంగా అందజేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు వెంకటలక్ష్మి స్వయంగా చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేస్తాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



నేటి శుభోదయ బాపట్ల:ది:19-09-2025: రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ కేంద్రాల 16 ద్వారా 267 మెట్రిక్ టన్నుల యూరియా ను 2689 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 136 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడీ టీచర్ గా పదోన్నతి పొందిన పద్మావతి కి ఘన సన్మానం



గోకవరం నేటి శుభోదయ: మండల కేంద్రమైన గోకవరం సంజీవయ్య నగర్ అంగన్వాడీ సెంటర్ ఎనిమిది లో అంగన్వాడి ఆయాగా పనిచేస్తున్న తట్టవర్తి పద్మావతి అంగన్వాడీ హెల్పర్ల నుండి అంగన్వాడీ కార్యకర్తగా.పదోన్నతి పొందినది. పదోన్నతి పొందిన పద్మావతికి ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు,గర్భవతులు



బాలింతలు,స్థానిక కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు శాలువాలతో, పూలమాలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ గుమ్మడి బేబీ మాట్లాడుతూ మా సెంటర్ నందు 2012 సెప్టెంబర్ 12 వ తారీఖున అంగన్వాడీ ఆయాగా జాయిన్ అయినదని,ఇప్పటికీ 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని,ఈ 13 సంవత్సరాలు కూడా ప్రభుత్వం వారు,సిడిపిఓ మేడం ఆదేశానుసారం ఏ కార్యక్రమంలో చేపట్టిన తల్లిదండ్రుల సహకారంతో,స్థానిక నాయకులు సహకారంతో నూటికి నూరుపాళ్ళు ఆ కార్యక్రమాలు విజయవంతం చేసేవారమని,గతంలో పనిచేసిన మా ప్రాజెక్టు సిడిపిఓ ఝాన్సీ మేడం, ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న డి సంధ్యారాణి మేడం అలాగే మా సూపర్వైజర్ పి ఇందిరా రాణి మమ్ములను ఎంతగానో ప్రోత్సహించేవారు కాబట్టే ఈ 13 సంవత్సరాలు కూడా ఏ అధికారి విజిట్ కొచ్చిన సెంటర్ నిర్వహణ,రికార్డ్ ల నిర్వహణ, ప్రీస్కూల్ విద్యార్థుల యొక్క హాజరు,పరిసరాల పరిశుభ్రతను చూచి మెచ్చుకునే వారిని,ఈరోజు వరకు ఎటువంటి రిమార్కు రాకుండా మా సెంటర్ కు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేసేవారమని తెలియజేశారు.స్థానిక హెడ్ మాస్టర్లు,కే బుల్లబ్బాయి,సాయిబాబా,రిటైర్డ్ టీచర్ ఎన్ ఉషాదేవి,స్థానిక కూటమి నాయకులు మాట్లాడుతూ పద్మావతి కష్టపడే మనస్తత్వం కలదని,ప్రీ స్కూల్ పిల్లలను సమయానికి సెంటర్ కి తీసుకురావడం, సెంటర్ అయిన తర్వాత పిల్లలను జాగ్రత్తగా వారి వారి గృహాలను తీసుకువెళ్లేదని,చిన్న బిడ్డలను సొంత పిల్లలు వలే ప్రేమించేదని, ఇప్పుడు టీచరుగా నీకు బాధ్యతలు పెరిగినవి కనుక మరింత కష్టపడి నువ్వు చేస్తున్న అంగన్వాడీ సెంటర్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గున్నూరి లాజరు,చీకట్ల రాజు,మోటపర్తి ఆనంద్,మచ్చా మోహన్,మెప్పెల్లి జయరాజు,వార్డ్ మెంబర్ బొడ్డపాటి యశోద వీర చంద్రం,ఉపాధ్యాయులు,ప్రీస్కూల్ తల్లిదండ్రులు,గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పైపులైను ప్రారంభించిన ఎంపీపీ పాయం రంగమ్మ స్థానిక సర్పంచ్ అభిరామ్...



నేటి శుభోదయం : కూనవరం: సెప్టెంబర్ 19: కూనవరం మండలంలో చిన్నర్కూర్ పంచాయతీలో పంద్రజూపల్లి గ్రామస్తులకు గ్రామపంచాయతీ నిధులనుండి ఎంపీపీ



పాయం రంగమ్మ స్థానిక సర్పంచ్ అభిరామ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది సోడే.ముత్తయ్య ఇంటి ముందున్న వాటర్ ట్యాంక్ నుండి ఇంటింటికి పైపులైన్లు



ఏర్పాటు చేపించటం జరిగింది అలాగే చిన్నర్కూర్ లో చిచ్చడి వారి గుంపులో తుష్టి.సుబ్బయ్య ఇంటి పక్కన చేతిపంపు ఏర్పాటు చేయడం జరిగింది ఎంపీపీ పాయం. రంగమ్మ మాట్లాడుతూ ప్రజలు తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి తాగునీరు సమస్య తీర్చేందుకు పంచాయతీ నిధుల నుండి పైపులైను వేయటం జరిగిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో పిసా ఉపాధ్యక్షులు సోడి ముత్తయ్య,వార్డు మెంబర్ చిచ్చడి. నాగలక్ష్మి, మోసం.నాగయ్య పంచాయతీ సెక్రెటరీ రోజా గ్రామ పెద్దలు చిచ్చడి.పాపారావు, చిచ్చడి.రామయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు

# మాజీ గవర్నర్ దత్తాత్రేయతో అలాయ్ బలాయి

## సంఘ సేవకులు బజారు భిక్షపతి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్19: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం నేపథ్యంలో పలువురి ఆధ్వర్యంలో దత్తన్నను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛతే సేవ.. కేశంపేటలో శ్రమదానం - పాఠశాలలో పచ్చదనం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. స్వచ్ఛత కార్యక్రమంలో అందరూ "స్వచ్ఛ ప్రతిజ్ఞ" చేసి, పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో వారసు విద్యా కార్యక్రమాలు, శ్రమదానం, మానవహారాలు, స్వచ్ఛ భారత్‌పై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రవిచంద్ర కుమార్ రెడ్డి,ఎంపీ ఓ కిష్టయ్య, హెడ్ మాస్టర్ శ్రీమతి విద్యావతి, హౌసింగ్ ఏఈ కిషన్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ కృషితో ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీ

## తోకల శ్రీనివాస్ రెడ్డి





నేటి శుభోదయ రాజేంద్రనగర్: భారత ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న పలు సంస్కరణలతో భారతదేశం అగ్రరాజ్యాలతో పోటీపడేలా ముందుకు వెళుతుందని మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఆత్మనిర్భార్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సింధూర్ అంశాలపై





పద్మశాలి పురం లోని సాయి గ్రామర్ హై స్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు డ్రాయింగ్ పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతల బహుమతి ప్రధానోత్సవం లో తోకల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్, ఆత్మ నిర్భార్ భారత్, ఆపరేషన్ సింధూర్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వదేశీ వస్తువులే కొనాలని, స్వదేశీ విక్రయ దారులకు మన మంతా మద్దతు ఇవ్వాలనేది ప్రధాని నరేంద్ర మోదీ ఆశయం అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం పురస్కరించుకొని పార్టీ పిలుపుమేరకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సేవ, రక్తదానం తదితర కార్యక్రమాలు 15 రోజులపాటు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు 160 మంది వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్నారని ఆయన ప్రశంసించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మైలార్దేవ్ పల్లి డివిజన్ భాజాపా అధ్యక్షులు పాండు యాదవ్, సాయి గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం ఏపి చారి, శ్రీలక్ష్మి, డాక్టర్ ఫణివిజ్ఞాన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుతలక్ష్మి, పార్టీ నేతలు అడికె జనార్ధన్, నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, ధనలక్ష్మి, తిరుపతమ్మ, జయంతి, ప్రభావతి, భాగ్య, పూజ, తదితరులు పాల్గొన్నారు.

### పోటీలలో గెలుపొందిన విజేతలు...

వ్యాసరచన పోటీలో జి. కార్తీక్, (9వ తరగతి ), సుజల్ సింగ్ (8వ), ఎం. అఖిల (10వ), ఎం అర్చన (8వ తరగతి ).. చిత్రలేఖనం పోటీలలో బి. నవ్య (6వ), ప్రత్యూష (8వ) దేవి ప్రసాద్ (8వ), సిహెచ్. అక్షిత(10వ), మనోవికాస్ (8వ తరగతి )బహుమతులు సాధించారు.

# పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవాన్నిలో రాష్ట్రగవర్నర్,విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ





రాజేంద్రనగర్,సెప్టెంబర్19(నేటి శుభోదయ): యూనివర్సిటీ ఆడిటోరియం (పీజేటీఏయూ),హైదరాబాద్లో అత్యంత వైభవంగా నిర్వహించింది.విశ్వవిద్యాలయం విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్య ఘట్టం.ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్రగవర్నర్,విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై1(టి)అర్,వి,ఎన్ సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.చాన్సలర్,యూనివర్సిటీ ఉన్నతాధికారులు,అధ్యాపకుల బృందంతో గంభీరమైన విద్యాపరమైన ఊరేగింపుతో కార్యక్రమం ప్రారంభమైంది,ఇది కార్యక్రమానికి ఒక గౌరవప్రదమైన వాతావరణాన్ని తీసుకువచ్చింది.జాతీయ గీతాలాపన దేశభక్తిని,ఐక్యతను ప్రతిధ్వనించాయి.ఛాన్సలర్ ప్రసంగిస్తూ తెలంగాణ బిడ్డ,మాజీ ప్రధాని పి.వి.నర్సింహ రావు పేరుమీద ఏర్పాటు చేయబడిన ఈ విశ్వవిద్యాలయం ఐదవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించడం నాకు గర్వకారణం అని,ఆయన ఆదర్శాలు విశ్వవిద్యాలయాన్ని ఎల్లప్పుడు సన్మార్గంలో నడిపిస్తుంటాయని పేర్కొన్నారు.ముందుగా ఈ అద్భుత మైలురాయిని చేరుకున్నందుకు





పట్టభద్రులైన విద్యార్థులందరినీ అభినందించి, ఇది వారి విద్యా ప్రయాణం ముగింపును కాక కొత్త ఆరంభానికి నాందిని సూచిస్తుంది అని పేర్కొన్నారు. విద్యార్థులు పశువైద్య విభాగం అభివృద్ధికి,పశుసంపద సంక్షేమానికి తోడ్పడాలని వారిని కోరారు. పశువైద్యులు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, ప్రజారోగ్యం, పర్యావరణం మధ్య వారధిగా నిలుస్తారని,డైరీ టెక్నాలజిస్టులు పోషకాహారంలో ఆవిష్కరణలు, మన ఆహారం సురక్షితంగా,స్థిరంగా ఉండేలా చూసుకుంటారని,మత్స్య నిపుణులు మన జల వనరుల సంరక్షకులు,సంప్రదాయాన్ని సాంకేతికతతో మిళితం చేస్తూ ఆహార భద్రతకు తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎన్డీడీబీ), ఆనంద్,గుజరాత్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డా.మీనేష్ షా స్ఫూర్తిదాయకమైన స్నాతకోత్సవ ప్రసంగాన్ని అందిస్తూ పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగించడం గర్వకారణం అని, ముందుగా గ్రాడ్యుయేట్లు, పోస్ట్రాడ్యుయేట్లు, డాక్టోరల్ పట్టా గ్రహీతలకు హృదయ

పూర్వకఅభినందనలు తెలుపుతూ,వారి కృషి ,అంకితభావంతో పాటు కుటుంబసభ్యులు,అధ్యాపకుల సహకారం కూడా ప్రశంసించారు. వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండి,జాతీయ జిడిపికి 16శాతం తోడ్పాటు అందించగా ఇందులో పశుసంవర్ధక



రంగం వ్యవసాయ జీవీఏలో 31శాతం,దేశ జీవీఏలో 5.5శాతం వాటా కలిగి ఉందని,పశువైద్య శాస్త్రాలు,పాడి పరిశ్రమ అభివృద్ధిలో నవకల్పనల ప్రాముఖ్యతను డాక్టర్ మీనేష్ షా వివరించారు. సవాళ్లను స్వీకరించి ఈ రంగంలో పరివర్తనను తీసుకురావాలని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించారు.భారతీయ పాడి,పశుసంపద పరిశ్రమలను బలోపేతం చేయడానికి సుస్థిర పద్ధతులు,సాంకేతిక పురోగతుల అవసరాన్ని ఆయన తన ప్రసంగంలో ప్రధానంగా పేర్కొన్నారు.చివరగా గాంధీ మాట ఒక దేశ గొప్పతనం,దాని నైతిక పురోగతి ఆ దేశంలో జంతువులను ఎలా చూస్తారో దాని ఆధారంగా అంచనా వేయవచ్చు అని చెప్పి ముగించారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.ప్రొ.ఎం.జ్ఞాన ప్రకాష్ తన హృదయపూర్వక





ప్రసంగంలో,యూనివర్సిటీ సాధించిన విజయాలు,పశువైద్య విద్య,పరిశోధన,విస్తరణ సేవలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉన్న నిబద్ధతను వివరించారు.ఉపకులపతి తమ కఠోర శ్రమ,దృఢ సంకల్పాలకు పట్టభద్రులైన విద్యార్థులను అభినందించారు. సేవా,నవకల్పనల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారిని కోరారు.విశ్వవిద్యాలయ విద్యా కార్యక్రమాలు,పరిశోధనా కార్యక్రమాలు,సామాజిక విస్తరణలో ముఖ్య ఘట్టాలను వివరిస్తూ వైస్-ఛాన్సలర్ వార్షిక నివేదికను కూడా సమర్పించారు.ఈ స్నాతకోత్సవంలో 2023 జనవరి1నుండి 2024 డిసెంబర్ 31వరకు పట్టభద్రులైన మొత్తం 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం వీరిలో16 మంది పీహెచ్.డి.పట్టభద్రులు,69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ పట్టభద్రులు,345 మంది బ్యాచ్ లర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ పట్టభద్రులు,54 మంది బి.టెక్ (డైరీ టెక్నాలజీ) పట్టభద్రులు,40 మంది బాచిలర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టభద్రులు,వివిధ విభాగాలలో విశిష్ట ప్రతిభకనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 25 బంగారు పతకాల ప్రదానంతో పాటు అధ్యాపకుల కృషిని గుర్తించి రెండు విశ్వవిద్యాలయ మెరిటోరియస్ టీచర్ అవార్డులు అందజేశామని పేర్కొన్నారు.

# ప్రజా పాలన కాదు.. రాక్షస పాలనా

## బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు కాటంసాగర్

మంథని, సెప్టెంబర్-19 (నేటి శుభోదయ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గడిచిన 22 నెలల లో మంథని అభివృద్ధి శూన్యం .శ్రీదర్ బాబు మాటలే తప్ప చేతలు లేవు. శ్రీధర్ బాబు ,శ్రీను బాబు ఆస్తులు పెరిగినయ్ తప్ప మంథని నియోజకవర్గం లో ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉంది .ఉమ్మడి రాష్ట్రం లో మంత్రి గా ఉన్నప్పుడు ,నేడు కూడా పోలీస్ లని ఇబ్బంది పెట్టిన చరిత్ర శ్రీదర్ బాబు ది అన్నారు .దయచేసి పోలీస్ మిత్రులు లకి విన్నపం శ్రీధర్ బాబు ఆదేశాల తో బిఆర్ఎస్ కార్యకర్త లని ఇబ్బంది పెడితే ఊరుకోం.భవిష్యత్ లో రాబోయేది బిఆర్ఎస్ పార్టీ మంథని లో గెలిచేది బహుజన నాయకుడు పేదల పెన్నిది పుట్ట మదన్న.మంథని నియోజకవర్గం మీ హయాంలో వెనుకబడి పోయింది .ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు మరచి పోయి అధికారం లో ఉన్నాం అని సోయిమరచి బహుజన నాయకుడు పుట్ట మదన్న ఇంటి పై దాడి కి దిగితే చూస్తూ ఊరుకునేది లేదు.భవిష్యత్ లో బహుజన నాయకుడు పుట్ట మదన్న ఇంటి పైకి కాంగ్రెస్ గుండాలు దాడికి దిగితే మంత్రి శ్రీదర్ బాబు బిఆర్ఎస్ కార్యకర్త లతో మీఇంటిని ముట్టడిస్తాం.చాతనైతే మంథని ని మరో సిద్దిపేట , సిరిసిల్లా చేస్తా అన్నవు శ్రీధర్ బాబు కదా ఏమైందీ అని ఆయన అన్నారు.మంథని నియోజకవర్గ ప్రజల ని మభ్యపెట్టి 22 నెలలు గడిచిన అభివృద్ధి శూన్యం విచ్చల విడిగా అన్నదమ్ములు అవినీతికి పాల్పడుతున్నారు.అంబేద్కర్ ఆవిష్కరణ దొంగ చాటుగా అర్ధరాత్రి ఆవిష్కరణ చేసే అంత నీచ రాజకీయాల కు తెరలేపడం మానుకోండి. శ్రీదర్ బాబు ఇకనైనా మంత్రి గా ఉన్నరు అవమాన పడండి.మహిళలకు ఇస్తామన్న రూ. 2500, కళ్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా మోసం చేసిన మీరు మీ కాంగ్రెస్ పార్టీ ,2 వేలు ఉన్న పెన్షన్ 4 వేలు ఇస్తాం అని మోసం చేసినది మీరు కాదా శ్రీదర్ బాబు.మీ నాన్న శ్రీపాద హయం లో మంథని అవినీతి కి దోపిడైంది ఎందుకు శ్రీపాద కి ఆ పరిస్థితి వచ్చిందో ప్రజలు ఆలోచన చేయాలి. మచ్చలేని వ్యక్తి శ్రీపాద అని చెప్పే శ్రీధర్ బాబు మంథని ని అయ్యా కొడుకులు ఇద్దరు దోచుకోని మీరు అభివృద్ధి చెందింది అని ఎన్నారై సాగర్ అన్నారు .మంథని ప్రజల ఓట్ల తో గెలిచి ఈ ప్రాంత అభివృద్ధి పై శ్రీదర్ బాబు కి ఏ మాత్రం ప్రేమ లేదు .మంథని ప్రజానీకానికి అందరికి తెలుసు అన్నారు. అవినీతి చేయకపోతే శ్రీపాద కి ఆ పరిస్థితి ఎందుకు



వచ్చిందో ఆలోచన చేయాలన్నారు. బహుజన బిడ్డ పుట్ట మదన్న ఒక్క పిలుపు ని ఇస్తే వేలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు , అభిమానులు మీ ఇంటిని ముట్టడిస్తారు. భవిష్యత్ లో ఇదే పరిణామాలు ఉంటే తగిన గుణపాఠం చెప్తాం తస్మాత్ జాగ్రత్త శ్రీధర్ బాబు. మంథని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పాలనా ,దుద్దిళ్ళ పాలనా ఎప్పుడూ అంతం అవుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారు అని సాగర్ అన్నారు. పుట్ట మదన్న మీద ఆరోపణ లే తప్ప ఇంత వరకు నిరూపించ లేదన్నారు 900 కోట్లు అని అవినీతి ఆరోపణలు లు చేసి గెలిచిన శ్రీధర్ బాబు ఇప్పటికి నిరూపించ లేదన్నారు ఎన్నారై సాగర్ .అన్ని వనరులు ఉన్న మంథని ని దోచుకోని అవినీతి సొమ్ము తో ఎన్నికల అప్పుడు కోట్లు ఖర్చు చేసి గెలుస్తాం అనే భ్రమ లో ఉన్న శ్రీధర్ బాబు కి వచ్చే ఎన్నికల లో మంథని నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పుతారు. మారుమూల అటవి ప్రాంతమైనా మంథని మీ హయాం లో వెనుకబడి పోయింది అని ఎన్నారై సాగర్ ఆరోపించారు.ఏ ఎన్నికలు వచ్చినా మంథని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి మహిళలు సిద్దంగా ఉన్నారని అన్నారు.ఇకనైనా మారండి శ్రీదర్ బాబు మంథని డెవలప్ మెంట్ పై దృష్టి పెట్టండి , ప్రశ్నించితే కేసులు పెట్టడం మీ నైజం.ఏది ఏమైనా మంథని ప్రజల కి వాస్తవాలు తెలియజేస్తాం, ఓడిన గెలిచిన మా పోరాటం ఆగదు, మీరు ఆపలేరు మళ్లీ మీరు రాబోయే రోజుల లో పుట్ట మదన్న గెలుపు ని ఎవరూ ఆపలేరు అని బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు సాగర్ అన్నారు.

## స్వచ్ఛతా హి సేవా ప్రతిజ్ఞ

### సీఈవో జిల్లా పరిషత్ కృష్ణారెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 19: యాచారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాచారంలో స్వచ్ఛత పారిసిద్దంపై బాలబాలికలకు జిల్లా పరిషత్ కృష్ణ రెడ్డి, సీఈఓ ఎంపీడీవో అవగాహన



కల్పించినారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది.అదేవిధంగా చౌదర్పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా హార్టికల్చర్ మొక్కలు పెంపకం గురించి రైతును అడిగి తెలుసుకోవడం తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ, ఈసీ, టి ఏ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

### విద్యాసంస్థల్లో మౌలిక వసతులకల్పనపై ద్రుష్టి సారించా

### ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పెద విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో



కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హెదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగా... చెత్త కుప్పలు

### మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే ఘటన

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షులు

### రామకృష్ణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ లో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ....అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చెత్త కుప్పలు – మాజీ మేయర్ మాజీ డిప్యూటీ మేయర్ ఊరిలోనే బాలాపూర్ దురవస్థ! అధికారులు – మాజీ ప్రజాప్రతినిధులు కళ్ళు మూసుకున్నారా?" బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో పరిస్థితి తీవ్రంగా దారుణంగా ఉంది. సాక్షాత్తు అంబేద్కర్ విగ్రహం ఎదుటే చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. వీధులు బురదతో నిండిపోయి, డ్రైనేజీ లీకేజీలు పూడ్చక ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులోకి నెడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దయనీయమైన పరిస్థితి ఉన్నా – ఈ ఊరిలోనే నివసించే మాజీ మేయర్ ఏం చేస్తున్నారు? మాజీ డిప్యూటీ మేయర్ ఈ దురవస్థ చూడరా? మాజీ కార్పొరేటర్లు ఇప్పటికీ ప్రజల కోసం బదులు చెప్పలేరా ప్రజలు ఎన్నుకున్న వారే తమ ఊరి సమస్యలు చూసుకోలేకపోతే ప్రజలకు ఏం ఉపయోగం?అధికారులు బాధ్యతారాహిత్యంగా కళ్ళు మూసుకొని కుర్చీల్లో కూర్చుని జీతాలు వసూలు చేసుకుంటున్నారు. ప్రజలు పన్నులు కట్టేది చెత్త కుప్పల్లో, మురికిలో జీవించేందుకా? ప్రజా సమస్యలపై స్పందించని అధికారులు, నోరు మూసుకున్న మాజీ ప్రజాప్రతినిధులు – వెంటనే మేల్కొని పనిచేయాలి. లేకపోతే ప్రజలే మీకు బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం




రాజేంద్రనగర్, సెప్టెంబర్19 (నేటి శుభోదయ):విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికే వ్యాసరచన పోటీలు నిర్వహించామని రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి తెలిపారు.శుక్రవారం రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ పురస్కరించుకొని రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వికసిద్భారత్,ఆత్మనిర్భారత్ ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల బాలికల్లో డ్రాయింగ్ పోటీలు,వ్యాసరచన పోటీల్లో భాగంగా మరి విద్యార్థులకు మొదటి బహుమతి రెండవ బహుమతి మూడవ బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్,పసుపుల సందీప్ ముదిరాజ్,వనితరెడ్డి,బాబు రావు,గోన్నె శ్రీకాంత్ రెడ్డి,బాలకృష్ణ బండారి,రాజశేఖర్ రెడ్డి,పవన్,కవిత,సరిత రెడ్డి,అంబికా,వేణు గోపాల్,నాయకులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ వెంకటగిరి చౌరస్తాలో మ్యానువల్పొంగిపొర్లు తున్నాయి



నేటి శుభోధయ : జూబ్లీహిల్స్ వెంకటగిరి చౌరస్తాలో మ్యానువల్పొంగిపొర్లు తున్నాయి అందువల్ల చాలామంది రోగాల బారున పడుతున్నారు టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు వస్తున్నాయి అలాగే చిన్న పిల్లలు కూడా అనారోగ్య బారును పడుతున్నారు కావున దయచేసి పెద్దలు దీనిపై చర్య తీసుకోవాలని కోరుకుంటున్నాను.

## మణికొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్ర నగర్,సెప్టెంబర్19(శుభోదయ): మణికొండ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందు ఉంచడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రూ.6.48 కోట్లతో చేపట్టిన పది అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రదీప్ లతో కలిసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..మణికొండ మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి ఈ పనులను చేపట్టారు.ఆయన ప్రారంభించిన పనుల వివరాలు..చిత్రాపురి కాలనీలో కమ్యూనిటీ హాల్,స్పోర్ట్స్ పార్క్,వార్డు నం.1,2లోని చిత్రాపురి కాలనీలో రూ.1.40 కోట్లతో కమ్యూనిటీ హాల్నిర్మాణంతో పాటు,చిత్రాపురి కాలనీలో రూ.67 లక్షలతో స్పోర్ట్స్ పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించారు.బిటి రోడ్ల నిర్మాణం..వివిధ వార్డుల్లో మొత్తం రూ.1.86 కోట్లతో మూడు బిటి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.వీటిలో వార్డు నం. 8లోని రాయల్ క్యాసిల్ నుండి డెడ్ ఎండ్ వరకు,వార్డు నం.7లోని రోడ్డు నం.7 నుండి మహాత్మా గాంధీ పార్క్ వరకు,వార్డు నం.8లోని అకుల నరేష్ హౌస్ నుండి డెడ్ ఎండ్ వరకు రోడ్లు ఉన్నాయి.స్పోర్ట్స్ పార్క్,రోడ్ల అభివృద్ధి,వార్డు నం.8లో రూ.1.50 కోట్లతో వివిధ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి రూ.43 లక్షలతో స్పోర్ట్స్ పార్క్ అభివృద్ధికి సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు.ఇతర అభివృద్ధి పనులు వీటితో పాటు,వార్డు నం.9లోని పార్క్ అభివృద్ధి రూ.40 లక్షలు,వార్డు నం.7లోని గోల్డెన్ టెంపుల్ నుండి గౌతమ్ మోడల్



స్కూల్ వరకు సెంట్రల్ మీడియన్ నిర్మాణం రూ.50 లక్షలు,వైయస్సార్ కాలనీలో హై టెన్షన్ పవర్ లైన్ కింద ఖాళీగా ఉన్న స్థలాల అభివృద్ధి రూ.50 లక్షలు పనులను కూడా ఆయన ప్రారం భించారు.ఈ పనులన్నీ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి ఉద్దేశించినవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,మణికొండ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొండకల రామకృష్ణారెడ్డి వందన,కావ్య, శైలజ,లావణ్య,లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శ్రీరాములు, జితేందర్, శ్రావణ్,బాల్రెడ్డి,కుమార్,లక్ష్మి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సంవత్సరాల కల నిజమైంది సుల్తాన్‌పూర్ గ్రామానికి బస్సు సేవలు ప్రారంభం

### అందెల శ్రీరాములు గారికి కృతజ్ఞతలు తెలిపిన సుల్తాన్‌పూర్ గ్రామస్తులు

### బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేసిన సుల్తాన్ గ్రామస్తులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్పూర్ గ్రామానికి ఆరు సంవత్సరాల తర్వాత బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు ఉదయం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు



సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకొని నూతనంగా ప్రారంభమైన బస్సు కు డ్రైవర్, కండక్టర్, మరియు గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాషాయ జెండాను ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు శ్రీరాములుని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలను విన్నప్పుడు స్పందించటమే తన బాధ్యత అని అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామ ప్రజలు 6 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న బస్సు లోపాన్ని గుర్తించి, దీనికి పరిష్కారం చూపడం నా కర్తవ్యం అని...ఇది ఒక ప్రారంభం మాత్రమే %-% గ్రామ అభివృద్ధి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉంది," అని పేర్కొన్నారు. ఈ బస్సు ప్రారంభం వలన స్థానికులు, విద్యార్థులు, మహిళలు తమ రాకపోకల కోసం ఇకపై ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా సౌకర్యవంతమైన రవాణా పొందగలుగుతారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కీలక అడుగుకు మార్గం సిద్ధం చేసిన అందెల శ్రీరాములు అని ఆయన చేసిన నిరంతర కృషి, సంబంధిత అధికారులతో అనుసంధానం, ప్రజా అవసరాల పట్ల చూపిన నిబద్ధత ఫలంగా, ఈ రోజు సుల్తాన్‌పూర్ ప్రజలకు నూతన బస్సు సేవలు ప్రారంభమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్ ,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగాపతి నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, రఘు నాయక్, చైతన్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోనే "మధిర" నియోజకవర్గం రోల్ మోడల్

### జాలిముడి ప్రాజెక్టుతో బోనకల్లు, మధిర మండలాలు సస్యశ్యామలం

### జాలముడి కాలువల ఆధునీకీకరణ కోసం 5.30 కోట్ల మంజూరు చేసిన డిప్యూటీ సీఎం భట్టి

### సాగులోకి రానున్న 4,900 ఎకరాలు

### ఆనందం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి కి కృతజ్ఞతలు తెలుపుతున్న మధిర,బోనకల్లు మండలాల రైతులు



ఖమ్మం, నేటి శుభోదయ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ రాష్ట్రంలోనే మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి మహర్దశ పట్టింది అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు మరి. మధిర అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గం తీర్చి దిద్ది అబ్బుర పరిచే పనిలో పడ్డారు. నిత్యం ఎంతో బిజీగా ఉన్న తన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే పనిలో ఉన్నారు మల్లు భట్టి విక్రమార్క. తెలంగాణ రాష్ట్రంలోనే ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి పనులు మధిర జరగడం ఈ నియోజకవర్గం ప్రజలు చేసుకున్న పుణ్యం అని చెప్పక తప్పదు. అలాంటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పేరు లోనే ఉన్న విక్రమార్క ను తాను స్వయంగా సార్ధకం చేయడంలో నిజంగా విక్రమార్కుడే అని మధిర నియోజకవర్గం ప్రజలు చెప్పడం కొసమెరుపు. ఇప్పటికే రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలతో ప్రధానంగా భవిష్యత్తు తరాలకు తాను ఏదో అందించాలనే లక్ష్యంతో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారారనేది నగ్న సత్యం. జాలిముడి కుడి ఎడమ కాలువల మరమ్మతులకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలతో రూ 5.30 కోట్ల నిధులను తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీ చేయటంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2009వ సంవత్సరం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం లో భట్టి విక్రమార్క ఈ ప్రాంత రైతుల కోసం జాలిముడి ప్రాజెక్టు ఏర్పాటు చేసి మధిర, బోనకల్లు మండలాల్లోని పంట పొలాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ఆనాడు సుమారు రూ 50 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేయించి సాగు, తాగునీటి కోసం జాలిముడి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. తదనఅనంతరం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ జాలిముడి ప్రాజెక్టు ఊసే ఎత్తకుండా ఆ ప్రాజెక్టును మూలాన పడేశారు. దాంతో పదేళ్లపాటు కాలువలు సరిగా లేకపోవడంతో రైతులకు సాగునీరు సక్రమంగా అందటం లేదు. దీంతో ఆ ప్రాంత రైతులు మరొకసారి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి విజ్ఞప్తి చేయటంతో వెంటనే 5.30 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేయించారు. వీటితో జాలిముడి ప్రాజెక్ట్ కుడి ఎడమ కాలువలకు మరమ్మత్తులు చేపట్టి మధిర, బోనకల్లు మండలాల్లో సుమారు 4900 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఈ సందర్భంగా ఈ నిధులు విడుదల పట్ల ఈ రెండు మండలాలకు చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతన్నకు నేస్తం నాణ్యమైన విత్తనాలు

### మండల అగ్రికల్చర్ అధికారి రవినాథ్.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 19: యాచారం మండలంలో శుక్రవారం మండల అగ్రికల్చర్ అధికారి రవినాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడుతూ, వరి పొలంలో క్షేత్రం సందర్శన ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు ఈ రోజు వరి కేఎన్ఎం 1638 ఫౌండేషన్ సీడ్స్ పంటల పరిశీలనలో భాగంగా, పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. శాస్త్రవేత్తలు వరి కే ఎన్ ఎం 1638 పంటల పరిశీలనలో భాగంగా ఈ రోజు యాచారం మండలం, గనుగల్ లో సిహెచ్.దుర్గయ్య, మొగుళ్ళవంపు లో నాయిని రాఘవ రెడ్డి, యాచారం లో ఎన్ వెంకట్రెడ్డి ,నాన్నకు నగర్ లో ముత్యాల సాయి రెడ్డి వరి కే ఎన్ ఎం1638 ఫౌండేషన్ విత్తన ఇచ్చిన పంటల పొలాలను డా. వాణిశ్రీ శాస్త్రవేత్త (వ్యవసాయ విశ్వవిద్యాలయం




రాజేంద్రనగర్ ), పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అలాగే పొట్ట దశలో ఉన్న వరి పొలం లో యూరియా అసలు వాడకూడదు, తాలు గింజలు ఏర్పడే అవకాశము ఎక్కువగా ఉంటుందని తెలిపారు. యూరియా కూడా అధిక మోతాదు లో వాడకూడదు. ఇందులో ఏ ఈ ఓలు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది.



# సమాజంలో ఫోటోగ్రాఫర్లు చేస్తున్న సేవ చిరస్మరణీయంగా ఎలకాలం గుర్తుండి పోతుంది

**మంత్రి వివేక్ వెంకటస్వామి.**





రాజేంద్ర నగర్,సెప్టెంబర్ 19(నేటిశుభోదయ): సమాజంలో ఫోటోగ్రాఫర్లు చేస్తున్న సేవ చిరస్మరణీయంగా ఎలకాలం గుర్తుండిపోయే విధంగా ఫోటోలు కనిపిస్తాయని తెలంగాణ కార్మిక,ఉపాధి, శిక్షణ, కర్మాగారాల మంత్రి గుడిసెల.వివేక్ వెంకటస్వామి తెలిపారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్,ఫోటో టెక్,ఎడిట్ పాయింట్ ఇండియా ఆధ్వర్యంలో మూడు రోజులుగా నార్సింగి ఓం కన్వెన్షన్ లో నిర్వహించిన ఫోటో ట్రేడ్ షో ఎక్స్పో కు తెలంగాణ కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాల మంత్రి గుడిసెల.వివేక్ వెంకటస్వామి,రాజేంద్ర ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..శంషాబాద్ దర్పన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కు 300 గజాల కేటాయిస్తానని హామీ ఇచ్చారు.దర్పన్ తెలంగాణ ఫోటో అసోసియేషన్ తరఫునుంచి కుటుంబ భరోసాని అని 2021 ఆగస్టులో సుందరయ్య యూనివర్సిటీలో ప్రారంభించారు.ఒక్క ఫోటోగ్రాఫర్ తన వంతు సహాయంగా నెలకు 10 చొప్పున కట్టుకుంటూ వస్తున్నారు.ఫోటోగ్రాఫర్ కి ఆక్సిడెంట్ కానీ మరణం సంభవించినచో వారికి కుటుంబాలకు సాయం అందజేస్తున్నారు.64 కుటుంబాలకు ఇప్పటిదాకా రెండు కోట్ల 50 లక్షలు రూపాయలు వారి కుటుంబాలకు అందజేశారు.ఇది ఒక చాలా గొప్ప నిర్ణయం తీసుకున్న ఫోటోగ్రాఫర్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.మీ నుంచి నేర్చుకునేది చాలా ఉందని ఆయన తెలిపారు. ఐక్యమత్యంతో ఉండి ఇంత పెద్ద ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో చాలా ఆనందంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుడల వెంకటేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్,రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే హుస్సేన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్,కోశాధికారి భీమిలి మాధవ రెడ్డి,కుటుంబ భరోసా ఇంచార్జ్ నాగరాజు,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జగదీష్ గౌడ్,రాష్ట్ర మీడియా చైర్మన్ పేరుపల్లి శేఖర్ గౌడ్,జాయింట్ సెక్రెటరీ గుర్రం జంగారెడ్డి,రాష్ట్ర గౌరవ సలహాదారులు భూశెట్టి శ్రీధర్,వేముల నరసింహ రావు,రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్,మాజీ కోశాధికారి శైలేందర్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్,రూపస్ ఈసీ నెంబర్,దర్పన్ అధ్యక్షుడు ఈశ్వర్,హరి,జగన్,శేఖర్ యాదవ్,లక్ష్మణ్,మీడియా ఇంచార్జ్ మహేందర్ గౌడ్,సురేందర్,కృష్ణ యాదవ్,రంజిత్ గౌడ్,సుమన్, రాజు, ప్రశాంత్,రాజు,నర్సింగ్,రాఘవేందర్ గౌడ్,జిల్లా స్థాయి ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.







# ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

**కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాదయాత్ర, కలెక్టరేట్ ఎదుట ధర్నా**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో, రవాణారంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య నేతృత్వంలో చుంచుపల్లి మండలం బైపాస్ రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఆటో కార్మికులు చేపట్టిన పాదయాత్రకు సిపిఐ రాష్ట్ర ఆపార్టీ పక్షాన సంఘీభావం తెలిపిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలోని మహిళలు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని స్వాగతిస్తున్నామని అయితే ఈ పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.



ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సంక్షేమ పథకాల్లో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఈఎస్ఐ, భీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. సబ్సిడీతో కూడిన రుణాలను ఆటోల కొనుగోలుకు అందించాలని కోరారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగిళ్ళ వీరస్వామి, వాసిరెడ్డి మురళి, నాయకులు వేల్పుల మల్లికార్జున్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆరేల్లి కృష్ణ, అబ్బులు, భాష, చింటూ, ముక్కెర లక్ష్మణ్, జోసఫ్, అమిత్, మంద శీను, బడుగు భాస్కర్, మాజీ కౌన్సిలర్స్ ధర్మరాజు, ఈసుబు, బోయిన విజయకుమార్ సిపిఐ నాయకులు మండల రాజేశ్వరరావు, మూడెత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం విద్యార్థులు హజరు హాజరు కావాల్సిందే

**ఇంగ్లీషు ను ఇంప్రూమెంట్ చేయాలి.**

**పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా.**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 19:**(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా ఆదేశించారు. మండలం లోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలకొండపల్లి లో ఉన్నత పాఠశాల ను పరిశీలించగా.. 530 మంది విద్యార్థులకు 404 మంది 76 శాతంం మాత్రమే పాఠశాలకు హజరయ్యారు. అదే విధంగా రాజేశ్వరపురం లో 586 మంది కి 462 మంది 79 మంది హజరయ్యారు. అలా కుదరదని నూరు శాతం హజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. వచ్చే నెలలో మరో మారు వస్తానని విద్యార్థులు అంతా హజరు అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో విద్యా విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీషు లో ఉన్న సామార్థ్యం ను స్వయంగా పరిశీలించారు. చదివించటంతో పాటు, బోర్డు పై వ్రాయించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. నాణ్యత పై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పై రాజీ పడొద్దని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ను మాత్రమే అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం, భవిత కేంద్రాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. దివ్యాంగుల వద్ద కు వెళ్లి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంతా హాజరు అయ్యేలా చైతన్యం కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషు లో ఇంకా ఇంప్రూమెంట్ కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంగ్లీషు పదాలు....వ్రాయించటం, నేర్పించటం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి**

**సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి,**

**పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు.



సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉప అధ్యక్షుడు షేక్ బషీరుద్దీన్**




నేలకొండపల్లి సెప్టెంబర్, 19**(నేటి శుభోదయ):** విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు. డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో జరిగిన ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కమిటీ 18వ మహాసభలు జిల్లాఎస్ఎఫ్ఐ నాయకులు గాదె వరుణ్ కుమార్, హరీష్, నికిత అధ్యక్షతన జరిగిన



మహాసభలో వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30 కేరళ తిరువనంతపురంలో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు సాగిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. అధ్యయనం, పోరాటం లక్ష్యంతో విద్యార్థులందరూ ముందుకు పయనించాలని, అధ్యయనం అంటే పుస్తకాల చదువులే కాదని ప్రతి సమస్యను అధ్యయనం చేయాలని ప్రతి సమస్యను దాని మూలాలతో సహా పరిష్కారానికి పోరాడాలని, శ్రీశ్రీ చెప్పినట్టు కొంతమంది యువకులు పావన నవజీవన బృందావన నిర్మాతలు అనే విధంగా విద్యార్థులు అందరూ కూడా మంచి నడవడికతో, ఉద్యమ స్ఫూర్తితో, సమస్యలను ప్రతిఘటిస్తూ, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జీవితాన్ని ప్రేమిస్తాం, మరణిస్తాం, మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలై పూస్తాం, నిప్పు రవ్వల మీద నిద్రిస్తాం, ఉరికాంబాన్ని ఎగతాళి చేస్తాం అని ఉరికంబాని సైతం చిరునవ్వుతో ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో నడవాలని కోరారు. నా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని అమరుడైన అస్సాం పులిబిడ్డ నిరంజన్ తాలుకాదారు ఆశయాల దిశగా పయనించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ఎర్రని బీహార్ ముద్దుబిడ్డ అవినాష్ చౌహాన్ ఆశయాలు దిశగా ముందుకు సాగాలని వారు తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియాలో చూసే రిల్ హీరోలని కాదు, పుచ్చలపల్లి సుందరయ్య, సీతారామయ్య, సీతారాం ఏచూరి, భగత్ సింగ్ వంటి రియల్ హీరోలని చూసి ఇన్స్పైర్ కావాలని, ముందుకు సాగాలని అన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న నూతన విద్యా విధానం 2020 తక్షణమే రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న స్థానిక ఎన్నికల్లో విద్యార్థుల చేతుల్లో ఎదురు తప్పదని హెచ్చరించారు. వెంటనే హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది నెలలకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మోటిక్స్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. నిరంతరం సమస్యల ఊబిలో చిక్కుకుపోయిన హాస్టల్ విద్యార్థులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి తరగతికి ఉపాధ్యాయులను నిర్మించాలని, ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారకుండా ప్రభుత్వ విద్యారంగ కళాశాలలు, పాఠశాలలపై దృష్టి సారించాలని, నానాటికి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వ బడులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. విచారణ సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుడుం ప్రవీణ్,



పొనుకుల సుధాకర్, జిల్లా మాజీ నాయకులు నాయకుడు కొమ్ము శ్రీను, బోనకల్ మండల నాయకుడు మర్రి సాయికుమార్, గోపి, రాము, ప్రవీణ్, మనీషా, సరిత, మధు, రవి, అఖిల్, శివ, విజయేంద్ర ప్రసాద్, గోపి, నిఖిల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూలర్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ పల్లెలో పచ్చటి వాతావరణం ఉండాలి -ఎంపిడిఓ ఎర్రయ్య



నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 **(నేటి శుభోదయ):** ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణం తో కళకళాలాడాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని అమ్మగూడెం లో శుక్రవారం అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. మెక్కలకు స్వయంగా నీటిని అందించారు. మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..... ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు బాధ్యత గా పని చేయాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పచ్చటి తివాచీ పరిచినట్లు గా ప్రతీ రహదారి కి ఇరువైపులా మొక్కలు పెంచాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు. చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో గద్దేనెక్కిన మోడీ ప్రభుత్వం

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 19**(నేటి శుభోదయ):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దొంగ ఓట్లతో గద్దేనెక్కిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆరోపించారు. శుక్రవారం నేలకొండపల్లి లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఖలీద్ బాయ్, కో. ఇన్చార్జ్ లు భవ్య, కేర్ రోషికుశాల్ జైశ్వాల్ ఆదేశానుసారం ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ గురించి ప్రజలకు వివరించి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ యువతకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. మోడీ సర్కార్, ఈసీ కుమ్మక్కై దేశ ప్రజలను వంచన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మర్రి శివ, కోడి రెక్కల వినోద్, దేశబోయిన రామకృష్ణ, ఎస్కే సోందు, కాసాని సతీష్, సమ్మెటి గాయత్రి, పిట్టల సాయి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో వైరా లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

**జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల**

**పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్న వైరా లయన్స్ క్లబ్**

**మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల కు బాలికల పాఠశాలలో**

**మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**



సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ గత 18 సంవత్సరాలుగా సమాజ సేవలో సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతూ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని అన్నారు. వైరా న్యూ లిటిల్ ఫర్ స్కూల్లో జిల్లా కార్యక్రమంలో భాగంగా సైట్ ఫర్ కిడ్స్ విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా వైరాలోని కొండబోలు వెంకయ్య చౌదరి మెమోరియల్ విద్యాసంస్థల్లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలకు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ చొరవతో మినరల్ వాటర్ ప్లాంట్ ను జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల డాక్టర్ కాప మురళీకృష్ణ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాసంగలపాటి రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్బుగ్రేట్ విజన్ క్లబ్బులు పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతిస్తూ సమాజ సేవలో ముందంజలో ఉన్నారని వారి సేవలు ప్రశసనీయమని అన్నారు. ఇప్పటికే వైరా లయన్స్ క్లబ్ కు ఇంటర్నేషనల్ మంచి గుర్తింపు లభించి ప్రశంసలను అందుకుందని ఆయన తెలిపారు భవిష్యత్తులో సేవలు ఎలా అందించాలో పిల్లలకు సూచించారు. పట్టుదల కృషితో పని చేస్తే సాధించలేనిది ఏమీ లేదంటూ పిల్లలకు ఉద్బోధ చేశారు ప్రతి పనిలో ఇష్టంగా పని చేస్తే దాని ఫలితాలు అమోఘంగా ఉంటాయని అన్నారు పి డి జి డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ ఏకాగ్రతతో పనిచేస్తూ సేవలందించటమే ముఖ్య ఉద్దేశమని ఆయనే సందర్భంగా పేర్కొన్నారు . యువ వికాసం ప్రోగ్రాం ద్వారా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వాలని జిల్లా గవర్నర్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఆర్ సి ఓ సి హెచ్ రాంబాబు స్థానిక ఎస్సై పి రామారావు లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు మోటివేషన్ స్పీకర్ పూర్ణ శశికాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కొనిజర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్రావు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు









## విద్యార్థులు మంచి మార్గంలో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

### మోటివేషన్ స్పీకర్ పూర్ణశశికాంత్



సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: విద్యార్థులు విద్యతోపాటు మంచి అలవాటుతో భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కానీ నేడు యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని మోటివేషన్ స్పీకర్ పూర్ణ శశికాంత్ అన్నారు. శుక్రవారం వైరాలోని శ్రీ కొండబోలు వెంకయ్య చౌదరి మెమోరియల్ విద్యాసంస్థలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో జిల్లా మెంటర్ అండ్ లీడ్ ఫోర్స్ పి డి జి డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసు నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉత్తమ మార్గాలను ఎంచుకోవడం ద్వారా తమ వ్యక్తిగత ఎదుగుదల తో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ జీవితాన్ని పణంగా పెట్టి చదివిస్తారని పిల్లల విజయంతో వారి కష్టానికి సార్ధకత లభించి సంతోషపడతారని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు ఎన్ని అవరోధాలు వచ్చినా ధైర్యంగా నిలబడి ముందుకు సాగాలని అవగాహన కల్పించారు విద్యార్థులు ఆటల్లో చదువుల్లో శారీరక దృఢత్వం కోసం వాళ్లు ఆటలు ఆడాలని వాళు చదువుల్లో కూడా ముందుండాలని అన్నారు. నైతిక విలువలు క్రమశిక్షణ సమయపాలన పాటించినట్లయితే ప్రతి విద్యార్థి ఎలకటానికి ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ఏదైనా ఒక పనిని నిర్ణీత కాలంలో చేయాలని లక్ష్యంగా పెట్టుకొని దాని చుట్టూ ప్రయత్నం చేస్తూ ఉంటే ఫలితం ఎప్పటికైనా చేరువ అవుతామని శశికాంత్ తెలిపారు. సమాజంలో పిల్లలు చాలామంది వ్యతిరేక భావనలతో మనసులు పాడు చేసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ ఏకాగ్రత పట్టుదలతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా 320 గవర్నర్ మదన్మోహన్ రేపాల జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాసంగలపాటి రాధిక జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కొనిజర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు మరికంటి రాంగోపాల్ ఏపూరి రాజారావు తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

### స్థానిక సమస్యల పరిష్కారానికి ఆందోళనలు ఉధృతం చేస్తాం.

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం




సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి కోరారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గం సమావేశం వైరా బోడేపూడి భవనంలో మచ్చా మణి అధ్యక్షతన జరిగినది. సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో గత నెలలో గుర్తించిన వివిధ సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు సుంకర సుధాకర్, దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు




మంథని, సెప్టెంబర్- 19(నేటి శుభోదయ) : ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా ఈ వానకాలం సాగుకి ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు వరి,పెసర విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి,పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త డా. యం. రాజేందర్ ప్రసాద్ , వ్యవసాయ సహాయ సంచారకురాలు అంజని , మండల వ్యవసాయ అధికారిని నవ్య , విస్తరణ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా శాస్త్రవేత్త డాక్టర్ యం. రాజేంద్రప్రసాద్ రైతులకు విత్తనోత్పత్తిలో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా కెఎల్ఆర్ ఆఫీసు

### ఓడినా - గెలిచినా... జనం మధ్యే కిచ్చెన్న

### సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో... కేఎల్ఆర్ ఆఫీసు వస్తుంటే జనసంద్రంగా మారుతుంది తుక్కుగూడ కార్యాలయం. జనం మధ్యే జీవితం గడిపే కిచ్చెన్నకు పేద ప్రజలు కనిపిస్తే చాలు... అక్కడే ఆగి వాళ్ల సమస్యలకు పరిష్కారం దొరికే వరకు కదలడు. అధికారులు, సిబ్బందికి ఉరుకులు పరుగులు పెట్టిస్తారు. విద్యా - వైద్యానికి సొంత డబ్బులు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీలను లక్ష్మారెడ్డి ఆదుకుంటారు. (లీడిండియా) పార్టీలకు అతీతంగా తన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ సహాయం చేస్తారని ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు సైతం పదేపదే చెబుతుంటారు. లీడర్ల కంటే పేద ప్రజల సమస్యలు తీర్చినప్పుడే అసలైన సంతృప్తి అంటారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

## శ్రీ షిరిడి సాయి మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### బతుకమ్మ ఆటపాటలు మరియు కోలాటాలు చండీ హోమాలు కుంకుమ పూజలు



సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: వైరా శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు నిత్య అలంకారములతో ఈనెల 22వ తారీకు సోమవారం నుండి ప్రారంభమవుతాయని శ్రీ షిరిడి మందిరి కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు మందిర కమిటీ సభ్యులు మిద్దె సుబ్బారావు లగడపాటి బోస్ తల్లప్ప రెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు వెంకటేశ్వర్ రావు తెలిపారు స్వస్థ శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వాస నామ సంవత్సర భాద్రపద శుక్ల విజయదశమి వరకు 22 వ తారీకు సోమవారం నుండి అక్టోబర్ 4వ తారీఖు శనివారం వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు .మందిరంలో ప్రతిరోజు కుంకుమార్చనలతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు ప్రతినిత్యం విశేష దివ్య అలంకారములతో నవగ్రహ జప హోమములతో అత్యంత వైభవపీతంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు గోమాత పూజా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు 22 వ వా తారీకు సోమవారం ఆశ్వీజ శుద్ధ పాడ్యమి రోజున శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి దివ్య దర్శనం వారికి ప్రదోషకాల పూజలు 23 వ తారీకు మంగళవారం ఆశ్వీజ శుద్ధ విదియ శ్రీ గాయత్రీ దేవి అవతారం 24 తారీకు బుధవారం ఆశ్వీజ శుద్ధ తదియ శ్రీ అన్నపూర్ణాదేవి అవతారం 25వ తారీకు గురువారం ఆశ్వీజ శుద్ధ చవితి శ్రీ కాత్యాయని దేవి అవతారం 26 తారీకు శుక్రవారం ఆశ్వీజ శుద్ధ చవితి రోజున శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం 27వ తారీకు శనివారం ఆశ్వీజ శుద్ధ పంచమి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారం 28వ తారీకు ఆదివారం ఆశ్వీజ శుద్ధ షష్టి రోజున శ్రీ మహా చండీ దేవి అవతారం 29వ తారీకు సోమవారం ఆశ్వీజ శుద్ధ సప్తమి మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అవతారం 30వ తారీకు మంగళవారం ఆశ్వీజ శుద్ధ అష్టమి దుర్గాష్టమి రోజున శ్రీ దుర్గాదేవి అవతారం అక్టోబరు 1తారీకు బుధవారం ఆశ్వీజ శుద్ధ నవమి రోజున శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారం అక్టోబర్ 2 గురువారం ఆశ్వీజ శుద్ధ దశమి విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారం అక్టోబర్ 4 శుద్ధ ద్వాదశి శనివారం ఉదయం 10:30 నిమిషాలకు పూర్ణహుతి సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర మేళ తాళములతో అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్నామని కమిటీ పేర్కొంది. 26వ తారీకు శుక్రవారం శుద్ధ చవితి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం రోజున సామూహిక కుంకుమ పూజలు 28 తారీకు ఆదివారం శుద్ధ షష్టి శ్రీ మహా చండీ దేవి అవతారం రోజున చండీ హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 29వ తారీకు సోమవారం శుద్ధ సప్తమి రోజున శ్రీ సరస్వతీదేవి మూలా నక్షత్రం రోజున అక్షరాభ్యాస కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 22వ తారీకు సోమవారం నుండి అక్టోబర్ 4వ తారీఖు శనివారం వరకు శ్రీదేవి శరన్న నవరాత్రుల సందర్భంగా నిత్యం జరుగు పూజలకు ప్రసాదాలకు హోమాలకు కలిపి ఒక రోజుకు 3116 రూపాయలు నిర్ణయించడమైనదని మందిర కమిటీ తెలిపింది. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం నూకల అన్నపూర్ణ వైరా వారిచే శ్రీ లలితా విష్ణు సహస్రనామ పారాయణం 21వ తారీకు నుండి 29వ తారీకు వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు మాదినేని సునీత ఆధ్వర్యంలో మరియు మహిళా బృందం చే అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆటపాటలు మరియు కోలాటాలు వైభవంగా జరుపుతామని నిర్వాహకులు తెలిపారు ప్రతిరోజు నిర్వహించే ఉత్తమ బతుకమ్మ అలంకారములకు బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు. 29వ తారీకు సోమవారం సాయంత్రం మేళతాళాలతో బతుకమ్మల ఊరేగింపు సాగనింపటం బతుకమ్మ ఉత్తమ అలంకారాలకు బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రతి గురువారం సాయంత్రం7 గంటల నుండి శ్రీ సాయి మణికంఠ భక్త బృందం శ్రీ రామ భజన మండలి వైరా వారిచే భజన కార్యక్రమం మందిరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ రెండో తారీకు గురువారం శ్రీ షిరిడి సాయినాథుని మహాసమాధి చెందిన రోజున శతాబ్ది సంవత్సర సందర్భంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయి నామము భజనలు మరియు సత్సంగము మధ్యాహ్నం 2.15 నిమిషాలకు స్వామివారికి పన్నీటి స్థానం నూతన వస్త్రాదరణ 2.30 నిమిషాలకు ప్రత్యేక హారతి సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు మందిరంలో శమీపూజ లు ఉంటాయని ఆలయ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఉచిత కూపన్లు డ్రాలో గెలుపొందిన భక్తులకు బహుమతులు మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మ దంపతులు అందిస్తున్నారని 11 రోజులు అమ్మవారికి పూజ చేసిన కుంకుమను భక్తులకు అందజేయబడుతుందని తెలిపారు. శ్రీ షిరిడి సాయి మందిరంలో అమ్మవారి విగ్రహా దాతలు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు నైవేద్యం దాతలు మిద్దె చిన్న సుబ్బారావు వెంకటరమణ రంగా కార్తీక్ సత్యవాణి దంపతులు అందిస్తున్నారని తెలిపారు. 11 రోజుల పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ శ్రీ రంగుపట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మందిర కమిటీ తెలిపింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## రాజకీయ పబ్బం గడుపుకొని అక్రమలను బయటికి వస్తున్నాయి

# అన్న భయంతో మీ ఆరోపణలు పర్వలేదు

### అక్రమంగా అడ్డంగా దోచుకుని కాలనీ సొసైటీ పేరుతో ఇతరులపై నేపం నెట్టడం సరికాదు.?

### మా ఎమ్మెల్యే ను పార్టీలో చేర్చుకొని రాజకీయ కుట్ర చేస్తున్నది ఎవరో స్థానిక ప్రజలందరూ గమనిస్తున్నారు



రాజేంద్రనగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ): కొన్ని పత్రికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లిబుచ్చిన అభిప్రాయం చాలా హాస్యాస్పదంగా ఉన్నదనీ మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూలపాల సీతారాం హెచ్చరించారు.మణికొండ పురపాలక సంఘ పరిధిలో సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన సమాచారం ప్రకారం ఎవరు అక్రమార్కులో ఎవరు సక్రమార్కులో ? తేట తెల్లమవుతున్నదని,తద్వార ఎవరి ప్రోద్బలంతో చెరువులు,కుంటలు, నాలాలు,పార్క్ స్థలాలు,సెప్టిక్ ట్యాంక్ స్థలాలు,ఆలయ స్థలాలలో అక్రమ కట్టడాలు,ఆక్రమణలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరికి వాస్తవాలు తెలుసు.ఇకపోతే సీతారాం ధూళిపాళ అనే వ్యక్తి తెలంగాణ అభిమానిగా 2014,2018 ఎన్నికలలో అప్పటి టి.ఆర్.ఎస్ పార్టీకి పనిచేసిన విషయం మణికొండ పురపాలక సంఘం పరిధిలోని ప్రజానీకానికి తెలిసిన విషయమే.అన్ని తెలిసి సీతారాం ధూళిపాళ వ్యక్తిత్వం తెలిసిన తరువాతనే వారిని 2018లో మొదలు అన్ని కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అటు పిమ్మట పంచవటి కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగిన సంగతి జగమెరిగిన సత్యం అని తెలిపారు.కాగా,మీడిసి పాటుతో ముందుకు సాగుతూన్న కొంత మంది చాదస్తులకు ఏమి చెప్పినను వినబడదు కనబడదు అన్నారు.ఆ తరువాత 2023 లో జరిగిన రాజేంద్రనగర్ శాసన సభ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి మణికొండలో మెజారిటీ తీసుకు రావడంలో కీలక పాత్ర వహించినను,దురదృష్ట వశాత్తూ గెలిచిన శాసన సభ్యుడు పార్టీ మారిన దరిమిలా కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా రాజీనామా చేసి ఆపత్ కాలంలో స్థానిక పార్టీ పగ్గాలు చేపట్టిన పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళను ఏ విషయంలో తులనాడిన ఊరుకునేది లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజా ప్రయోగ పనులు చేయడమే కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచు కోలేదనీ,విర్ర వీగలేదనీ తెలియ పరిచారు.స్థానిక కాలనీ సంఘాలను అడ్డు పెట్టుకొని 2023 ఎన్నికలలో ఎవరి డబ్బుతో ఎవరు చిందులు,విందులు,వినోదాలు చేయించారో,చేసుకున్నారో ఒక్కసారి కాంగ్రెసు ముసుగులో ఉన్న సదరు స్థానిక అసోసియేషన్ నాయకులు మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనీ,అన్ని విషయాలు మణికొండ ప్రజానీకానికి సవివరముగా తెలుసనీ గుర్తించ వలసిందిగా తెలియ పరుస్తున్నాము.ఇకపోతే ది సిటిజన్స్ కౌన్సిల్ అనే సంస్థ ద్వారా సమకాలీన ప్రజలకు సామాజిక సేవ,రాజకీయ అవగాహన అనుబంధంగా,ప్రజాస్వామ్య బద్దంగా వెలసిన సంస్థ,కానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంత మంది నాయకులు సమాజ సేవ పేరుతో సంస్థలు పెట్టి పని చేస్తున్న విషయాలు గ్రహించకుండా కొద్ది మంది కాలనీ సంఘాల ముసుగులో కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్న విషయం తేట తెల్లమవు తున్నదన్నారు.పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతు,తనని ఎవరు గమనించట్లేదన్న చందాన ఉందన్నారు. మహాత్మా గాంధీ పార్కులో వినాయకుని పూజ పేరుతో అల్కాపుర్ గణేష్ మండల సంస్థను నిర్వహిస్తూన్న కాంగ్రెస్ స్థానిక అధ్యక్షుడుగా జితేందర్ మెరుగు గురివింద గింజ మాదిరి పలుకడం వింతగా ఉన్నదని అక్షర్య చకుతులైన్నారు.తదుపరి ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి నరసింహం అలియాస్ వంశీ ఏమో స్నేహం పేరుతో కాంగ్రెసు ముసుగులో,స్థానిక అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి దిండి శ్రీనివాస్ ఏమో కాంగ్రెసు పార్టీ నాయకుడిగా కొనసాగుతూ రాజకీయం చేస్తూ,స్థానిక అసోసియేషన్ లో ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు స్థానికులు అభిప్రాయం వెళ్లబుచ్చారు.అందుకు అనవసర విషయాలలో తలదూర్చక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని హిత బోధ చేస్తూ,అధికారం ఉంది కదా అని విర్రవీగితే ఓడలు బళ్ళు,బళ్ళు ఓడలైన సంగతి చరిత్ర పుటలు తిరగేస్తే తెలుస్తుందన్నారు.అభివృద్ధిని అడ్డుకోవడం అంటే అక్రమ కట్టడాలను,ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన భూములు ఆక్రమణలకు గురి కావడం,ఎఫ్టిఎల్ బఫర్ జోన్లలో భవనాలను నిర్మించడం,ఒక రోడ్డుకు వేసిన ఎస్టిమేట్ ని ఇంకొక రోడ్డుకు వాడుకోవడం,ఆర్టిఐ ద్వారా సమాచారం సేకరించడం లాంటి కార్యక్రమాలు ప్రశ్నించడమేనా? మీ తాటాకు చప్పుళ్ళకు భయపడకుండా గతంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూన్నామని,ఇకముందు ప్రశ్నిస్తూనే ఉంటామణి స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తెలిపారు.అంతేకాదు ఎవరైతే ఈరోజు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారో,ఎవరైతే వీటిని ప్రోత్సహిస్తున్నారో,ఎవరైతే కాలనీ సంఘాల పేరుతో రాజకీయం చేస్తున్నారో వారి అందరి పేర్లు మా పింక్ బుక్ లో వ్రాయడం జరుగుతుం దన్నారు,అధికారం,కాలం ఎప్పుడూ ఎవరి ఒకరి సొత్తు కాదనీ,అన్ని సమస్యలకు కాలమే పరిష్కరిస్తుందని,కాలమే శిక్షిస్తుందనీ తెలుసుకొని మసులు కోవాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం బువ్వ ఎక్కడ..?

### నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఎమ్మెల్యే, సంబంధిత మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



తరువాత విద్యార్థులతో సబితా ఇంద్రారెడ్డి మాటామంతీ జరిపి, పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాలి కానీ, దొడ్డు బియ్యాన్ని వాడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. “సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో బ్రతికిస్తున్న రేవంత్ సర్కార్ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు క్షీణిస్తున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, స్వంతంగా ఖర్చు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్న పరిస్థితి ఉందని అక్కడి సిబ్బంది ఎమ్మెల్యేకి వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, “ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని” డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ మరియు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్స్ కాలనీ దుర్గమ్మ ఆలయం నవరాత్రి మహోత్సవాలకు

# కంబాల లక్ష రూపాయలు విరాళం



గోకవరం నేటి శుభోదయ: గోకవరం గ్రామం డ్రైవర్స్ కాలనీలోని దుర్గమ్మ ఆలయం వద్ద నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా లైటింగ్ ఏర్పాటుకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు గురువారం రాత్రి తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. డ్రైవర్స్ కాలనీలోని దుర్గమ్మ ఆలయం వద్ద దేవి నవరాత్రి మహోత్సవాలు లైటింగ్ కు లక్ష యాభై వేలు రూపాయలు, బడి పూజ కోసం 60,000 వేలు రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు ఇటీవలే ప్రకటించారు. దీనిలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలు విరాళం చెక్కును కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, చిన్న సుబ్బారావు, మండే గౌతమ్, వీరబాబు, అంబటి శ్రీను, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ హిందూ దేవాలయాల అవార్డుల ఎంపికలో స్మార్తరత్న బిరుదు తో అవార్డు పొందిన వలబోజుల రాకేష్






చింతూరు, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ హిందూ దేవాలయాలు అండ్ ఆధ్యాత్మిక జ్యోతిష్కుల సంక్షేమ ట్రస్ట్ - విల్లుపురం, తమిళనాడు వారు భారతదేశం 6వ అంతర్జాతీయ ఆధ్యాత్మిక జ్యోతిష సదస్సు ను వరంగల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేదపండితులు అందరూ పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి చింతూరు గ్రామానికి చెందిన వలబోజుల రాకేష్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. అంతర్జాతీయ హిందూ దేవాలయాలు అండ్ ఆధ్యాత్మిక జ్యోతిష్కుల సంక్షేమ ట్రస్ట్ ఐకానిక్ అవార్డు తెలంగాణ 2025 వారు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు వాస్తవ్యులు అయిన వలబోజు రాకేష్ శర్మకు అత్తలూరి బాల శంకర శాస్త్రి, డోనోజు పరిపూర్ణ చార్యులు, డాక్టర్ విశ్వనాధ్గారి చేతులమీదుగా "స్మార్తరత్న "అనే బిరుదు తో అవార్డు దక్కింది.

## కంబాల మద్దతుదారుడి పాన్ షాప్ ను తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు...

### ఇటువంటి చర్యలను సహించేది లేదు కంబాల.

### బాధిదుడికి అండగా కంబాల శ్రీనివాసరావు..



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన నెల్లి శ్రీనివాస రావు పాన్ షాప్ ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి తగలబెట్టారు. షాపులోని ఫ్రిడ్జ్, సామాన్లన్నీ కాలిపోయాయి. విషయం తెలుసుకున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సంఘటన స్థలంలోని తగలబెట్టిన పాన్ షాప్ ను పరిశీలించారు. బాధితులను పరామర్శించి, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కొత్తషాప్ ఏర్పాటు చేసుకోవడానికి అయ్యే ఖర్చు మొత్తం తానే ఇస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను చేసే సేవా కార్యక్రమాలకు నెల్లి శ్రీనివాసరావు ఆకర్షితులై, మీ సేవా కార్యక్రమంలో నేను కూడా తోడుగా ఉంటానని నాకు మద్దతు తెలపడం జరిగిందన్నారు. అతను శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందినవాడని, తన గ్రామం నుంచి పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరతానని ఇటీవలే తెలపడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకుని, నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవ్వడం ఇష్టం లేని గ్రామంలో కొందరు వ్యక్తులు తంటికొండ నుంచి గాదెలపాలెం వెళ్లే రోడ్డులోని శివాలయం ఎదురుగా ఉన్న అతని జీవనాధారమైన పాన్ షాప్ ను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టడం జరిగిందన్నారు. ఇది చాలా బాధాకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న లారీ డ్రైవర్లు దీనిని గమనించి, గ్రామస్తులకు తెలపడం జరిగిందన్నారు. కంబాల శ్రీనివాసరావు వెంట ఎవరైనా తిరిగిన, మద్దతుగా నిలబడిన వారికి లోన్స్ రావు, పథకాలు అందవంటు బెదిరింపులకు పాల్పడుతున్నారని, అన్నారు. ఇప్పుడు జరిగిన ఈ సంఘటనే అందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఈ విషయం స్థానిక పోలీసులకి తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలను సహించేదని, కంబాల శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, సుబ్బారావు, మండే గౌతమ్, అంబటి శివ, మందపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు..






## బాలాపూర్ స్మశాన వాటికలో పనులను పర్యవేక్షించిన పారిజాత నరసింహారెడ్డి



(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ స్మశాన వాటికలను మాజీ మేయర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పరిశీలించారు.గతంలో కౌన్సిల్‌లో ఆమోదించబడిన తీర్మానాలకు అనుగుణంగా చేపట్టిన పనులు,ఇంకా పూర్తి చేయవలసిన పనులను అధికారులతో సమీక్షించారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం,గేటు ఏర్పాటు,చెట్లతో కూడిన పరిసరాల శుభ్రత, మిగిలిపోయిన సీసీ రోడ్డు పనుల పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి,డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యం

### పరిసరాల పరిశుభ్రత,ప్రజారోగ్యం పై అవగాహన కల్పించడం.




రాజేంద్రనగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ):తడి చెత్త,పొడి చెత్త వేరుచేసి ప్రభుత్వ పారిశుద్ధ వాహనం వచ్చినప్పుడు ఆ కార్మికులకు ఇవ్వాలని,రోడ్డుపై చెత్త వేయడం నిషేధించబడిందని, జరిమానా కూడా విధించే అవకాశాలున్నాయని,మన ఆరోగ్యం మనమే కాపాడుకోవటం నైతిక బాధ్యత అని ప్రజలకు తెలియపర్చేందుకు ఉదయం ఆరు గంటలకు మణికొండ మున్సిపల్ పరిధిలో క్వార్టర్స్,హుడా కాలనీ,శ్రీజా ఫుడ్స్,ఎంప్లాయిస్ కాలనీ పరిసరాల్లో రోడ్లు శుభ్రం చేసి,చెత్తను మున్సిపల్ వాహనంలో వేసి,రోడ్లపై చెత్త వేయకండి,పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యం నినాదాలతో హుడా కాలనీ,మణికొండ క్వార్టర్స్,ఎంప్లాయిస్ కాలనీ ప్రాంత నివాసితులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు మాట్లాడుతూ..ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా సింగపూర్,జూరిచ్, కోపెన్హాన్,హెల్సింకి, టోక్యో,పెర్త్ నగరాలున్నాయని, ఆసియాలోనే అత్యంత శుభ్రంగా పేరుగాంచిన మాలినాంగ్ గ్రామం మేఘాలయ రాష్ట్రంలో ఉందనీ,మణికొండ కూడా ప్రపంచ పటంలో పరిశుభ్ర పట్టణంగా నిలిచేందుకు మణికొండ ప్రజలు సేవా సంకల్పంతో కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో నవ సేవా సంకల్ప ట్రస్ట్ చైర్మన్ మణి,సభ్యులు మహేష్,అజార్,రేణికుంట భాస్కర్,సుధా రామకృష్ణ,రాజేందర్,విష్ణు, సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ పద్మనాభాచార్యులు,సుగుణ రాజు,ఇక్బాల్,వెంకటాచారి,శ్రీనివాస్,నరసింహ, సంఘసేవకులు పెంటా రెడ్డి,సత్యనారాయణ,మున్సిపల్ సిబ్బంది ఉదయ్,అజారుద్దీన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వాంగ సుందరంగా ముస్తాబైన పట్టణ పురవీధులు ..!

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 19(నేటి శుభోదయ): స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలో శనివారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ పురవీధులను టీడీపీ



శ్రేణులు సర్వాంగ సుదరంగా తీర్చారు. భారీ ఫ్లెక్సీలు, కట్ అవుట్లతో చంద్రబాబు నాయుడుకు గ్రాండ్ వెల్కామ్ పలికేందుకు సర్వం సిద్ధం చేశారు. ఈ పర్యటను స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ శాసన సభ్యులు పెందుర్తి వెంకటేష్ లు శుక్రవారం పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ కృష్ణారావులు అధికార బృందంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

# నేడు మాచర్లకు చంద్రబాబు..!



### ముఖ్యమంత్రి చంద్రబాబు షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి...

ఉదయం 10.30 నిమిషాలకు మాచర్ల సాగర్ రోడ్డులోని సెంట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్దకు చేరుకుంటారు. తరవాత 10.45 నుంచి 11.05 నిమిషాల వరకు 23వ వార్డు యాదవ బజారులో నిర్వహించే స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుంచి 11.10 నుంచి 11.28 నిమిషాల వరకు సఫాయి కార్మికులు, మెడికల్ సిబ్బందితో కలిసి మాటామంతిలో పాల్గొని, స్వచ్ఛత రథమును జెండా ఊపి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి 11.30 నుంచి 1.30 నిమిషాల వరకు ప్రజావేదిక వద్ద ఉన్న స్టాల్స్ ను సందర్శించి, వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం 1.30 నిమిషాల నుంచి 2



గంటలకు వరకు భోజన విరామ సమయం ముగించుకుని 2.05 నిమిషాల నుంచి 3.35 నిమిషాల నుంచి ఆటో నగర్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన కేడర్ మీటింగ్ లో పాల్గొంటారు. చివరగా 3.40 నిమిషాల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 23వ వార్డు యాదవ బజారులో మొక్కలు నాటే కార్యక్రమంలో మరోసారి పాల్గొంటారు. ఆ తర్వాత 4 గంటల 10 నిమిషాలకు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయం తిరిగి బయలుదేరుతారని సీఎం ఓ కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

## పోటీతత్వం తోనే విజయాలు సొంతం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### పెంజర్ల లో మండల స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి




షాద్ నగర్,సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ): పోటీతత్వంతోనే ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంగూర్ నాయక్ ఆధ్వర్యంలో 69వ ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు క్రీడాకారులను ఉత్సాహపరిచి టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..యువత విద్యతోపాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చనని గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని తద్వారా షాద్ నగర్ నియోజక వర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమేనని,ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంద గూడెం సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చంద్రపాల్ రెడ్డి,జంగ నరసింహ,ఎల్లారం శేఖర్ రెడ్డి,దేవేందర్ ముదిరాజ్,జగన్,ఎమ్మె సత్తయ్య,బొంతల రవీందర్ రెడ్డి,కుమారస్వామి గౌడ్,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,యువ నాయకుడు నవీన్ చారి,మాజీ ఉపసర్పంచ్లు కుమ్మరి రమేష్,పాముల రమేష్,ఏఎంసీ చైర్మన్ మంగమ్మ,కమ్మరి జనార్దన్ చారి,ఎర్రోళ్ల జగన్,చిలకమర్రి నరసింహ,చింత సాయి తేజశ్వర్,దేశాల రమేష్,దేశాల భీమయ్య,తీగా పూర్ ఆంజనేయులు,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,జగన్ గౌడ్,బోకుల రాజు,ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి,చంద్రశేఖర్,స్వామి,పిడిలు మోనాలిసా,శ్రీలత,నవనీత,సెక్రటరీ గౌస్,దామోదర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,కృష్ణ,శ్రీధర్,అన్ని యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రాథమిక పాఠశాలలో మట్టి లెవలింగ్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామ ప్రాథమిక పాఠశాల లో వర్షాల కారణంగా స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పడిన గుంతల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను గుర్తించిన గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ స్వయంగా ముందుకు వచ్చి సుమారు 15 వేల రూపాయల ఖర్చుతో మట్టి లెవలింగ్ పనులు చేయించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డుపై విరిగి పడ్డ చెట్టు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం నుండి సంతాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం రాత్రి చెట్టు విరిగిపడింది. చెట్టు రోడ్డుపై అడ్డంగా పడటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కేశంపేట పోలీసులు గ్రామస్తుల సహకారంతో చెట్టును తొలగించారు. వాహనదారులకు అంతరాయం కలగకుండా చెట్టును తొలగించిన పోలీసు కానిస్టేబుల్ లు పురుషోత్తం, కిరణ్ లను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు.

## మహేశ్వరం మండలంలో క్వాక్ క్లినిక్‌పై దాడి

### - నిషేధిత మందులు స్వాధీనం

### డ్రగ్స్ కంట్రోల్ దాడి - పెద్దపులి నాగారంలో అక్రమ మందుల జప్తు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలోని ఒక క్వాక్ క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.ఈ సందర్భంగా అమ్మకానికి అక్రమంగా నిల్వ ఉంచిన వివిధ రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు.వైద్య అర్హతలు లేకుండా అక్రమంగా నడుపుతున్న క్లినిక్‌పై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఇలాంటి క్వాక్ క్లినిక్‌లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, అనుమతి ఉన్న ఫార్మసీలు, ఆస్పత్రుల ద్వారా మాత్రమే ఔషధాలు కొనుగోలు చేయాలని సూచించారు

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన టీఎస్ యుటిఎఫ్.

### అప్రజాస్వామిక విధానాలు విడనాడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.

### జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు.




ఏన్కూర్ , నేటి శుభోదయం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.గత సంవత్సర కాలంగా అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని,పది రోజుల క్రితం ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చి పోరాటానికి పూనుకున్నామని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న సందర్భంలో అనివార్యంగా ముట్టడి కార్యక్రమానికి పిలుపుఇచ్చామని తెలియజేశారు.ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ బయలుదేరిన ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల వద్ద అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలు మానుకొని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,నిరసన ఇంకా తీవ్ర రూపం దాల్చుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్లూరు, ఎర్రుపాలెం, వేంసూరు, ఏన్కూరు, చింతకాని ఇలా జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయటం ,వికలాంగులని కూడా చూడకుండా ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో మండల ఉపాధ్యక్షులు శ్రీదేవిని నిర్బంధించడాన్ని, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాంచంద్, మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య, ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. కమీషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు ఉద్యమాభినందనలు తెలియజేశారు.ఈ ప్రకటన తెలియజేసిన వారిలో బి. రాందాస్, బి.మంగీలాల్, డి.శ్రీనివాస్, జె.గోపి, రవి, బి.రఘురాం, బి.తులసీదాస్, బి.కిషోర్ సింగ్, షేక్.ఆసిబ్ మియా, జి.రమేష్ తదితరులు.




## జల్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ - 2025 కార్యక్రమాలు

### జల్ పల్లి మున్సిపాలిటీలో.. స్వచ్ఛత హి సేవ 2025




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 19:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం 19.09.2025, జల్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ %-% 2025 కార్యక్రమంలో భాగంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కోటి విద్యాలయ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ స్వీకరించి,తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నారు. అదనంగా శ్రీరాం కాలనీలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించి, పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.స్వచ్ఛత హీ సేవ - 2025 కేవలం శుభ్రత చర్య మాత్రమే కాకుండా,ఆరోగ్యకరమైన మరియు సుస్థిర భారత నిర్మాణానికి ఒక ఉద్యమమని భావించాలి.ప్రతిజ్ఞ,ర్యాలీ వంటి కార్యక్రమాలు ప్రజల్లో సమూహ చైతన్యాన్ని పెంపొందించడమే కాక, రాబోయే తరాల కోసం పరిశుభ్రమైన భవిష్యత్తును నిర్మించేందుకు తోడ్పడతాయి.ఈ కార్యక్రమంలో కమిషనర్, మేనేజర్,శానిటేషన్ ఇన్స్పెక్టర్,ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అని జల్‌పల్లి పురపాలక సంఘం కమిషనర్ శ్రీ బీ. వెంకట్రామ్ తెలిపారు




## కోట్లు ఖర్చుపెట్టి నాణ్యత పరిమాణాల పాటించకుండా రోడ్లు వేస్తే మూనాళ్లకే ధ్వంసం కావడం చాలా దారుణం

### మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ): నాణ్యత పరిమాణాలు పాటించకుండా పనులు చేస్తే వేసిన రోడ్డు మున్నాల ముచ్చటగా ధ్వంసం కావడం చాలా దారుణంగా ఉందని మణికొండ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మణికొండ మున్సిపాలి టీలోని లక్ష్మీ నగర్ కాలనీలోని బీరప్పల స్వామి గుడి ఎదురుగా లాంకో హిల్స్ వెళ్లే దారిలో రోడ్డు పనులు ప్రారంభమైన సందర్భంగా పనులను పరిశీలించి మంచి క్వాలిటీ తోని రోడ్డును వేయవలెను మున్సిపాలిటీ అధికారులను కోరడం జరిగింది.ఇదివరకే ఈ రోడ్డు వేస్తే ఒకసారి కుంగిపోయింది.ఒకసారి ప్యాచ్ వర్క్ వేస్తే వెళ్ళిపోయిందన్నారు.కనుక జాగ్రత్తగా పనులు చేపట్టాలని కోరారు.అలాగే ఆంధ్ర బ్యాంకు నుండి మర్రిచెట్టు వెళ్లే దారిలో చాలా ప్యాచ్ వర్క్ లో ఉన్నవి ఈ పనులను కూడా ప్రారంభించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కే రామ్ రెడ్డి,ఉపాధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన
# గ్రామీణ్ సర్వే పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ::: ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్, ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వేలో భాగంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామాలలో ఇప్పటి వరకు 69 శాతం (30,434) మేరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 13,663 ఇండ్ల సర్వే ప్రక్రియ మరో వారం రోజులలో 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతాయన్నారు. దీనితో మరిన్ని ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవచ్చున్నారు. గ్రామ పాలన అధికారులు విధులలో చేరిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పర్యవేక్షణ చేసి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నా సర్టిఫికెట్ పోయింది ఎవరికైనా దొరికితే ఇవ్వండి




రాజేంద్ర నగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ): నేను ఆరాంఘర్ నుంచి మైలార్దేవ్ పల్లికి బస్సులో వెళుతుంటే నా వికలాంగుల సర్టిఫికెట్ తప్పి పోయిందని,ఎవరికైనా దొరికితే ఇవ్వాలని ఎడ్ల శ్రీనివాస్ కోరారు.అసలే వికలాంగుడైనా నేను ఏలాంటి ఉపాధి లేక ఎంతో ఇబ్బంది పడుతుంటే సర్టిఫికెట్ తప్పి పోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నానన్నారు.అంతే కాకుండా మని ప్యాకెట్ కూడా పోయిందని అందులో ముఖ్య మైన పత్రాలు,ఆధార్ కార్డు ఇతర ముఖ్య మైన పత్రాలు,కొన్ని డబ్బులు కూడా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.నా మని ప్యాకెట్ కోసం చాలా చోట్ల వెతికిన లభించలేదన్నారు.అసలే వికలాంగుడైన నేను ఏ ఉపాధిలేక చాలా ఇబ్బంది గా ఉందన్నారు.నా వికలాంగ సర్టిఫికెట్ నెంబర్(2342004180425002) ఎవరికైనా నా మని ప్యాకెట్ తో పాటు వికలాంగ సర్టిఫికెట్ దొరికితే నా ఫోన్ నెంబర్ 8886712505 నెంబర్ లో లేదా మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని కోరారు.

## యాడికి లో దస్తావేజు లేఖరుల 2రోజుల పెన్ డౌన్



యాడికి సెప్టెంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ పిలుపుమేరకు శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెన్ డౌన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు సంబందించి అమలులో గల ప్రైమ్ విధానములో గల సమస్యలు పరిష్కారం కోరుతూ 19,20తేదీలు రెండు రోజులు రాష్ట్ర దస్తా వేజు లేఖర్ల సంఘం పిలుపుమేరకు పెన్ డౌన్ నిర్వహిస్తున్నామన్నారు .పార్టీషన్ మరియు హక్కు విడుదల దస్తావేజుల వ్యవసాయ భూములకు ఆటో మ్యూటేషన్ సక్రమముగా జరిగేట్టుగా చూడాలన్నారు అదేవిధంగాప్రైవేటు అట్టెండెన్స్ సులభతరముగా పాత పద్ధతిలో ఉండాలన్నారు. ఎన్ఆర్ఐ లకు పాస్ పోర్టుతో కూడా రిజిస్ట్రేషన్లు చేయాలని ,డేటా ఎంట్రీ సమయములో ఓటిపి లు రాకుండా రిజిస్ట్రేషన్ సమయములో ఆఫీసు అధికారుల వద్ద వచ్చేటట్లుగాను,డేటా ఎంట్రీలో జరిగిన తప్పులకు సవరణ (అమెండ్) పాత విధానములో ఉండాలన్నారు. ఇండెక్స్ తప్పులను సవరించే అధికారం సబ్ రిజిష్టారు కి ఉండే విధంగా ఇవ్వాలన్నారు. అనంతరం దస్తా లేఖర్ల వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్ రిజిస్టర్ జాఫర్ సాదిక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్త లేఖరులు జూటూరు అబ్దుల్ రజాక్, నరేష్, ఈశ్వరప్ప, నవీన్ కుమార్, రామ కేశవులు, దుర్గ, రుక్కు, గంగ, ప్రసాద్, రంగా నాగార్జున పాల్గొన్నారు....



## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, డి.టి. అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను విద్యార్థులకు వివరించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ): నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పద్మశాలి పురం సాయి గ్రామర్ పాఠశాల నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన వికసిత్ భారత్,ఆత్మ నిర్భర్ భారత్,ఆపరేషన్ సిందూర్ అంశాలపై




పాఠశాల విద్యార్థుల చేత డ్రాయింగ్ కాంపిటీషన్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని అభినందించడం జరిగింది.అదే విధంగా కార్పొరేటర్ ఆపరేషన్ సిందూర్,ఆత్మనిర్భార్ భారత్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,భారతదేశం పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర అనే పేరుతో దాడులు నిర్వహించి పాకిస్తాన్లోనూ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లోను ఉగ్రవాదం మౌలిక సదుపాయం లక్ష్యంగా చేసుకుందన్నారు.దాడికి ప్రతి స్పందనగా జరిగాయి.ఆ దాడి చేసిన వారికి పాకిస్తాన్ మద్దతిస్తుందని భారతదేశం ఆరోపించిందన్నారు.ఆపరేషన్ సింధూర ద్వారా మన దేశ ప్రియతమ ప్రధాన నరేంద్ర మోడీ పాకిస్తాన్ భూభాగంలోకి ప్రవేశించి ఉగ్రస్తావరాలను ధ్వంసం చేసిందని,ఇది మన ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా దేశ మొత్తం గర్వపడే విజయాన్ని అందించిన నరేంద్ర మోడీ అన్నారు.అదేవిధంగా ఆయన కోవిడ్ మహమ్మారి సమయంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన




విధాన చట్టం అన్నారు.భారతదేశంలో ఆర్థిక స్వయం సమృద్ధిని ప్రోత్సహించడం,భావ్యవనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం, లక్ష్యంగా పెట్టు కొని చౌరవదేషియా తయారీని మెరుగుపరచడం ఆర్థిక స్థితిస్థాపకను పెరుగుపచ్చడం, ప్రపంచ సరఫరా గొలుసులలోభారతదేశం భాగస్వామ్యాన్ని పెంచడం కోసం విస్తృత సృష్టిని వివరిస్తుందన్నారు.జాతీయ భద్రత పేదరిక నిర్మూలన,డిజిటల్ ఇండియా చౌరవ చుట్టూ ఉన్న చర్చలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఉపయోగించారు.కోవిడ్ 19 మహమ్మరికి ప్రతిస్పందనగా భారతదేశం ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించినప్పుడు.దీనికి సమానమైన హిందీ పదబంధం ఆత్మనిర్భల్ భారత్స్వావలంబనభారతదేశ ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఆత్మ నిర్వర్భారత్ ఇండియా,లోకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు స్వదేశీ ఉద్యమ సమయంలో మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాల నుండి స్వీకరించబడ్డాయని పేర్కొన్నారు.స్వతంత్రానికి పూర్వం మరచిపోయినా ఆకాంక్షలు ఇప్పుడు పునరుద్ధరించి, వికసిత్ భారత్ ఆత్మ ప్రధాన లక్ష్యాలు కీలకమైన అంశాలు..ఆర్థిక, అభివృద్ధి, సామాజిక, పూర్వకతి,పర్యావరణ, సుస్థిరత,సుపరిపాలన అనేకంశాల పై దార్శనికత దృష్టి సారిస్తుంది.విక్షిత్ భారత్ వాయిస్ ఆఫ్ యూత్ వంటి కార్యక్రమాల ద్వారా యువతను భాగస్వామ్యం చేసి వారి వినూత్న ఆలోచనలు ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తుంది అని ప్రజాముకంగా తెలియజేసి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్,మాజీ




డివిజన్ అధ్యక్షులు అడికె జనార్ధన్,మహిళా మోర్చా నాయకులు ధనలక్ష్మి,తిరుపతమ్మ,జయంతి,భాగ్య,అంజమ్మ. లక్ష్మి,ప్రభావతి, పూజ, ఆండాలు,బుచ్చిరెడ్డి,నర్సిరెడ్డి,మన్మోహన్ రెడ్డి,బొల్లా రామకృష్ణ, రాజ్ ప్రభుదాస్,కుమార్,రామారావు,శేఖర్,అవినాష్,రమేష్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చారి,పాఠశాల యాజమాన్యం స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓమ్మంగి సొసైటీలో 93 టన్నుల యూరియా పక్కదారి పట్టిందని సమాచారం..

### నెల రోజులు వ్యవధిలో రైతులకు లారీల నుండే సరఫరా చేసేసాం అంటున్న సొసైటీ సీఈవో
### ఈ వ్యవహారంపై చేపట్టాలని కోరుతున్న రైతులు..
### మండలంలో యూరియా కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు..

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయం): రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి



సంఘం( సొసైటీ)లో మాత్రం ఈ సంవత్సరం జూలై, ఆగస్టు, నెలల్లో మార్క్ ఫెడ్ నుండి వచ్చిన 93 టన్నులు యూరియా, 20-20 ఎరువు 10 టన్నులు మొత్తం 103 టన్నుల యూరియా, 20- 20 ఎరువులు రైతులకు పంపిణీ చేశామని నెపంతో పక్కదారి పట్టించారని విశ్వాసనీయ వర్గాల సమాచారం ద్వారా తెలుస్తోంది. ప్రత్తిపాడు మండలంలోని వ్యవసాయ శాఖ రైతులకు యూరియాను 10 టన్నులు




సరఫరా చేసేందుకు నానా తంటాలు పడుతున్న తరుణంలో వొమ్మంగి సొసైటీలో మాత్రం గత నెల రోజులు వ్యవధిలో 103 టన్నుల యూరియా సుమారు (20600) బస్తాలు రైతులకు ఆధార్ కార్డు ద్వారా సరఫరా చేసేసామని తమ వద్ద స్టాకు ఏమీ లేదని సొసైటీ సిబ్బంది చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. యూరియా సక్రమంగా దొరకకపోవడంతో మండలంలోని రైతులు సొసైటీల వద్ద, రైతు భరోసా కేంద్రాల వద్ద ఎదురుచూపులు చూస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకపక్క యూరియా కోసం రైతుల కష్టాలు, ఆందోళన చెందుతుంటే వొమ్మంగి సొసైటీలో మాత్రం 93 టన్నుల యూరియాను సైలెంట్ గా ఏ ఒక్క గోదాంలో దింపకుండానే రైతులు లారీలు పై ఉండగానే యూరియా బస్తాలు విక్రయించడం జరిగిందని సొసైటీ సీఈవో నిమ్మల గణేశ్వరరావు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ విషయంపై సొసైటీ పరిధిలోని రైతులను ప్రశ్నించగా వారు యూరియా వచ్చినట్టు సొసైటీ వారు అమ్మకం చేసినట్టు తమకేమీ తెలియదని చెబుతున్నారు. వొమ్మంగి సొసైటీలో మార్క్ ఫేడ్ ద్వారా వచ్చిన యూరియాను సొసైటీ పాలకవర్గం సిబ్బంది తమ అనుచర గణం ఆధార్ కార్డులతో 50 నుండి 100 బస్తాల వరకు విక్రయించినట్లు చూపిస్తున్నారని విశ్వసినీ వర్గాల సమాచారం మేరకు తెలుస్తోంది.

### ఎమ్మార్పీకి మించి విక్రయాలు

బహిరంగ మార్కెట్లో యూరియా కట్ట (ప్రభుత్వ ధర 50 కేజీల బస్తా రూ.266.50) రూ.350 నుంచి రూ.450 వరకు విక్రయిస్తున్నారు. యూరియా ఒక్కటే కాదు.. డీఏపీ పరిస్థితి కూడా అలాగే ఉంది. డీఏపీ నిల్వలు కూడా లేవని సమాచారం దీంతో ఓపెన్ మార్కెట్లో డీఏపీ బస్తా (ప్రభుత్వ ధర రూ.1350) రూ.1,550 చొప్పున అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. యూరియాతో పాటు ఇతర



ఎరువుల కోసం రైతుల ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి.

### చెప్పేదొకటి.. వాస్తవం మరొకటి

కాకినాడ జిల్లాలో యూరియా నిల్వలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నా.. చాలా ప్రాంతాల్లో కొరత స్పష్టంగా కనిపిస్తోంది. రైతులు వ్యవసాయ కార్యాలయాలు, పీఏసీఎస్ లు, డీసీఎంఎస్ తో పాటు ప్రైవేట్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. ఒకట్రెండు బస్తాల



కోసం పడిగాపులు కాస్తున్నా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ మాత్రం రైతులు అందరికీ యూరియాను అందించడం జరుగుతుందని చెబుతున్నారు. ఒక పాసుబుక్కులో ఎకరం ఉన్నవారికి ఒక బస్తా, ఐదు ఎకరాలు ఉంటే రెండు బస్తాలు సరఫరా చేస్తున్నారని రైతులు చెబుతున్నారు.

### దీనిపై సొసైటీ సీఈవో వివరణ..

వొమ్మంగి సొసైటీ సీఈవో నిమ్మల గణేశ్వరరావును యూరియా సరఫరా రైతులకు విక్రయించడంపై వివరణ కోరగా ఆగస్టు నెలలోనే 93 టన్నుల యూరియా, పది టన్నుల 20-20 ఎరువును ఆగస్టు నెలలోనే లారీలలో ఉండగానే రైతులకు సరఫరా చేసేసామని తమ వద్ద ప్రస్తుతం ఎటువంటి స్టాకు లేదని చెబుతున్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేయాలి

- ఐక్యంగా ముందుకు సాగుదాం
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శాంతి యుత ఐక్య పోరాటాలకు సిద్ధమవుదాం
- షాదీఖానా, ఖబరస్తాన్, అన్ని మస్జిద్ లకు అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి విడుదల చేయాలి
- ముస్లిం మైనారిటీల హక్కులను సాధనే అర్పివి లక్ష్యం
- నూతన కమిటీ నియామకం పట్ల హర్షాతిరేకాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 వక్ఫ్ సవరణ చట్టంను తక్షణమే రద్దు చేయాలని, మనమంతా ఐక్యమై శాంతి మార్గంలో ముందుకు సాగుతూ మన హక్కులను సాధించు కుందామని, హమ్ సబ్ ఏక్ హై నినాదంతో కార్యాచరణ ఉంటుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ గోపాలపురం ప్రాంత నూతన కమిటీ నియామకం జరిగింది. ముస్లిం మైనార్టీలు అంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల మాదిరిగా చూస్తున్న ప్రస్తుత రాజకీయ నేతలకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు గట్టిగా సమాధానం చెప్పే రోజు ఆసన్నమైందని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారాన్ని గాంధేయ, శాంతి మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో సమస్యలు అనేకంగా ఉత్పన్నమవుతాయని వాటిని అప్పటికప్పుడే సంయమనంతో సమాలోచన చేసి మన హక్కుల సాధన కోసం సమిష్టిగా ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే సమస్యలు ఉండవని ఆయన పునరుద్ఘాటించారు. ముస్లిం మైనార్టీల ప్రధాన ఎజెండాలో భాగంగా మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా ప్రతి మండలంలో ఉర్దూ ఘర్ షాది ఖానా, ప్రతి గ్రామంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఖబరస్తాన్ కు స్థల కేటాయింపు, ప్రతి మండలానికి ఒక జనాజా వాహనాన్ని అందుబాటులో ఉంచే విధంగా తమ కార్యచరణ ఉండబోతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సంస్థ కార్యక్రమాలు, నూతన కమిటీల నియామకాలు జరగ బోతున్నాయని పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో శాంతి కార్యక్రమాలు చేపట్ట బోతున్నామని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో గ్రామ, మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ హక్కుల సాధన కోసం గళాన్ని విప్పే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి కార్యక్రమం శాంతి మార్గంలో నిర్వహించుకుంటూ తమకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యాంగ పరిర క్షణ వేదిక నిజాంపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా (మున్నా) , మోమినాన్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూరుల్ హక్ (అడ్వకేట్), శ్రీనివాస నగర్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ ఘని పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, కూసుమంచి మండల అధ్యక్షులు కలిమ్, మౌలానా మహమ్మద్ తల్హా రాషిద్ మసూది, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ మండల ఇంచార్జ్ జహంగీర్, ఖమ్మం టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాహ బఖష్ , రఘునాధపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

### ఎల్బీనగర్.. గోపాలపురం ప్రాంతంలో నూతన కమిటీ నియామకం

ఖమ్మం నగరంలోని ఎల్బీనగర్ గోపాలపురం ప్రాంతంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీ నియామకం జరిగింది. అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా ఎస్కే జానీ మియా, మహమ్మద్ షఫ్వాన్, గౌరవ సలహాదారులు ఎస్కే ఖదీర్ పాషా, మహమ్మద్ అలీ అఫ్జల్, ఉపాధ్యక్షులుగా షేక్ మున్న, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నవాజ్, కార్యవర్గ సభ్యులుగా షేక్ సమీర్, షేక్ బాబా, షేక్ నాగుల్ మీర, షేక్ ఫాజిల్, సుభాని, వసీం, మహబూబ్, రషీద్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మహమ్మద్ నవాజ్ లు నియమితులయ్యారు.

## ప్రత్తిపాడులో దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): పిడిఇ విధానంలో లోపాలను సరిచేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమాలకు ఆస్కారం లేని పాత విధానంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ విధానం వల్ల ప్రజలకు, లేఖర్లకు అసౌకర్యం, పలు సమస్యలు వస్తున్నాయన్నారు.ఈ విధానంలో ఓటీపీలను బహిర్గతం చేసేందుకు ప్రజలు సంకోచిస్తు న్నారన్నారు.ఆటోముటేషన్ సిస్టంను స్వాగతిస్తున్నామని అయితే డిపాంట్ట్‌మెంట్‌లో సమన్వయలోపం వల్ల పలు సమస్యలు వస్తున్నాయన్నారు.లోపాలను సరిదిద్ధాలని లేఖర్లు డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు అత్తి ఉమామహేశ్వరరావు, ఇర్లంకి రాంబాబు, చిలకమర్తి వెంకటరమణ, చిలకమర్తి భాస్కరరావు, మదినే వెంకన్నదొర, సింగిలిదేవి బాబ్జి, రాయవరపు హనుమంతరావు, దొంగర రాంబాబు, టి మణికంఠ, కొట్టేటి లక్ష్మణ్, శిడగం వెంకటరమణ, పి దొర, గళ్లా మధు, ఆచంట రాంబాబు, వీరన్న, ప్రకాష్, గిరి, రమేష్ నాగేశ్వరావు, వీరబాబు, శ్రీను, శివ, సుందరి, లక్ష్మీ, రమేష్, శివాజీ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సర్పంచ్ బెదుకుర్తి సుశీల అబ్బాయి చెప్పారు. మండలంలోని ధర్మవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం స్వస్త నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం,అలాగే ఐసిడిస్ ఆధ్వర్యంలో పోషన్ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.ఐదేళ్ల లోపు చిన్నారులకు జంక్ ఫుడ్ పెట్టకూడదని కేవలం కూరగాయలు,ఆకుకూరలు, పండ్లు,చిరుధాన్యాలు వాడాలని అవగాహన కల్పించారు.గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు ఉషశ్రీ, కార్తీక్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దాసం శేషారావు,బొల్లు కొండబాబు, బొల్లు వెంకటేశ్వరరావు, దాట్ల అప్పన్నబాబు,వూట వీరబాబు, తూపాటి బాబూరావు,రామిరెడ్డి ప్రసాద్,సిద్ధా నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ వరలక్ష్మి,సిహెచ్ఓ యాకోబి, హెల్త్ అసిస్టెంట్ మోర్త చంద్రరావు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ వార్డులో సిసి రోడ్డు సిసి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో నూతన రోడ్డు మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి:మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్






రాజేంద్రనగర్,సెప్టెంబర్19(నేటి శుభోదయ): 10వ వార్డులో సిసి రోడ్డు సిసి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో కాలనీవాసులకు వాన చోదకులకు ఈ దారి గుండా ప్రయాణించాలంటే నరకంగా ఉందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా తెలిపారు.శుక్రవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ అస్లాం బిన్ అబ్దుల్లా రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను కలిసి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10వ వార్డులో సిసి రోడ్డు వేయడానికి వినతి పత్రం సమర్పించారు. నివాసితులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలవడంతో దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు.దీనిని పరిశీలించమని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు.ఆ తరువాత తదుపరి చర్య కోసం అదే వినతి పత్రం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు అందజేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చెప్పిన పని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అస్లాం బిన్,అబ్దుల్లాతో పాటు దర్గా ఖలీజ్ ఖాన్,నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో భాగస్వాములు కావాలి:ఎంపీడీవో






రాజేంద్రనగర్,సెప్టెంబర్19(నేటి శుభోదయ): ఈనెల సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో మున్ని తెలిపారు.శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని కవ్వ గూడ గ్రామంలో ప్రత్యేక పరిశుభ్రత పనులు ప్రారంభమయ్యాయి.చెత్త తొలగింపు,డ్రైనేజీ శుభ్రత వీధుల పరిశుభ్రత వంటి పనులను అధికారులు సిబ్బంది,గ్రామ ప్రజలతో కలసి పరిశుభ్రత చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మున్ని మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు.అక్టోబర్ 2 వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు.స్వచ్ఛత హీ సేవా లక్ష్యం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,పంచాయతీ సెక్రటరీ,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 3.38 బంగారం పట్టివేత..



రాజేంద్రనగర్,సెప్టెంబర్19 (నేటి శుభోదయ): శంషాబాద్ విమానాశ్రయంలో 3.38 కేజీల



బంగారాన్ని డిఆర్ ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐరన్ బాక్స్ లో బంగారం దాచి తరలిస్తున్న ముగ్గురు ప్రయాణికులను అరెస్టు చేశారు.స్వాధీనం చేసుకున్న బంగారం విలువ రూ.3.38 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

## ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు**

**ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యు.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికేట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యు.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే 'బత్తుల' విజ్ఞాపన మేరకు ఆవ భూములు 586 ఎకరాల కుంభకోణంపై సి.బి.ఐ విచారణకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..

**నన్నయ్య యూనివర్సిటీ అవినీతి, అక్రమాల పై సి.ఐ. డి. విచారణకు ఓ.కె.. చెప్పిన సి.ఎం...!!**

**కోరుకొండ భూముల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అమరావతిలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి తో చర్చించి సంబంధిత అర్జీలను అందజేసారు. వీటిలో ప్రధానంగా కోరుకొండ క్షేత్రంలో ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని టిటిడి దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు. అదేవిధంగా కోరుకొండ శ్రీ రంగనాధ స్వామి వారి ఆలయం పునర్నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే పురుషోత్తంపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లో భూములు కోల్పోయిన 92 మంది రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం భూములు 22(ఎ)(1)(సి) నిషేధిత జాబితాలో చేర్చిన ఇనాం భూములను తొలగించి రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో గత ప్రభుత్వం 2019-2024 వరకు జరిగిన అవినీతి, అక్రమాలపై సి.ఐ. డి. విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇంకా వరద ముంపు సమస్య దృష్ట్యా సీతానగరం మండలం లో గల ములకల్లంక గ్రామాన్ని బొబ్బిలంకకు తరలించాలని సూచించారు. రాజానగరం నియోజకవర్గంలో రూ.681.90 కోట్లతో సమగ్ర తాగునీటి సరఫరా పథకం ద్వార ఇంటింటికీ త్రాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. 586 ఎకరాల ఆవ భూముల కుంభకోణంపై సి.బి.ఐ విచారణ జరిపించాలని విన్నవించారు. రోడ్డు పనులను నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకుని రోడ్డు పనులు ప్రారంబించాలని కోరారు. పై విషయాలు అన్ని పరిశీలించి క్లియర్ చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ తెలియ చేసారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన గిరి పుత్రులు

**కేశంపేట మండలం లంబాడ పోరాడాకుల సమితి జరుగును రాజు నాయక్.**



షాద్ నగర్,సెప్టెంబర్19(నేటి శుభోదయ):హైదరాబాద్ ఇందిరా పార్క్ లో శుక్రవారం నిర్వహించనున్న లంబాడీల ఆత్మగౌరవ సభకు షాద్నగర్ నియోజకవర్గానికి చెందిన గిరి పుత్రులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని కేశంపేట మండలం లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జరుపుల రాజు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా కేశంపేట మండలం అధ్యక్షులు నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు షాద్ నగర్ నియోజకవర్గం నుండి బయలు దేరి వెళ్లడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ,జనసేన పార్టీ నాయకులు సంపత్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్,మోతిలాల్ నాయక్,సోమ్లా నాయక్,జగన్ నాయక్,రవి నాయక్,వెంకటేష్ నాయక్,యాత్ విభాగం అధ్యక్షులు సంజీవ్ నాయక్,మున్సిపల్ అధ్యక్షుడు చంద్ర నాయక్,కొత్తూరు అధ్యక్షులు రాజు నాయక్,కొందుర్ అధ్యక్షులు గోపాల్ నాయక్,షాద్నగర్ యూత్ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్,యాత్ విభగాం ప్రధాన కార్యదర్శి పరుశరామ్ నాయక్, ఉపాధ్యక్షులు రాజేష్ నాయక్,పవన్ నాయక్, వినోద్‌నాయక్,వల్య నాయక్,సంతోష్ నాయక్. శంకర్ నాయక్,వెంకటేష్ నాయక్ నగేష్ నాయక్, వినోద్ నాయక్ సభకు తరలిన వారిలో ఉన్నారు.







## పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ



తిరుమలాయపాలెం మండలం సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండలం కాకరవాయి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో,ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే షూస్ వేసుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలని సంకల్పంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొంగులేటి ఆదేశాల మేరకు కాకరవాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో షూ పంపిణీ చేస్తున్నామని ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతుల నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు గుండాల లింగయ్య, గూడూరు ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మోరపాక నాగయ్య,గూడూరు ఉమామహేశ్వర్,వీరబోయిన గంగయ్య,మాజీ సర్పంచ్ నల్లగట్టు ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, దోనెపల్లి వెంకన్న , గుండాల యల్లయ్య, కొత్తపల్లి మల్లయ్య, గుండెబోయిన ముత్తయ్య, సురిగి రాములు, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, వేదం బాబ్జి, ధర్మపురి ముత్తయ్య, బండారి శ్రీను, కాంగ్రెస్ యువజన నాయకులు ఏనుగంటి కృష్ణ, ధామర్ల సతీష్, మక్కాల శ్రీకాంత్, దుష్షర్ల నరేష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగార్జున రావు , పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడితో బెంబేలెత్తుతున్న ప్రజలు, చోద్యం చూస్తున్న అధికారులు...!






తిరుమలయపాలెం సెప్టెంబర్ 19 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలో కోతులు, కుక్కల స్వైరవిహారం చేస్తూ వృద్దులు, మహిళలు, చిన్నపిల్లలపై దాడి చేస్తూ కరుస్తున్నాయి. గత వారం మండలంలోని రాజారం గ్రామానికి చెందిన 80 ఏండ్ల వృద్దురాలు చేకూరి జానమ్మ ఇంట్లోకి కోతుల గుంపు చోరబడి ఇంట్లో వున్న వస్తువులను చిందర వందర చేస్తూ కూలి ద్వారా వచ్చిన ధాన్యం ఆగం చేస్తుండగ వృద్దురాలు కోతులను వెల్లగొట్టే ప్రయత్నం చెయగా అవి ఆమెపైకి ఎగపడి కరిచి క్రిందపడేసాయి. ఇది గమనించి జానమ్మ కూతురు చేకూరి నాగమ్మ (58) అడ్డుకోబోగా ఆమెపై కూడా దాడిచేస్తే తప్పించుకోనే క్రమంలో ఆమె క్రిందపడితే తొమ్మిది కుట్లు పడ్డాయి తృటిలో ప్రాణాలు దక్కించుకుంది. జానమ్మ కు ఆరు కుట్లు పడ్డాయి. వారివూరు చికిత్స తీసుకుంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కోతులు, కుక్కల బాధ నుండి వృద్దులు, చిన్నపిల్లలన, రైతులను కాపాడాలను ప్రజలు కోరుకుంటున్నారు.



## ఘనంగా కత్తి నెహ్రూ పదవి విరమణ మహోత్సవం........




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 19 ( నీటి శుభోదయ): మండలంలోని పైనంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న కత్తి నెహ్రూ గౌడ్ శుక్రవారం పదవి విరమణ మహోత్సవాన్ని తోటి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించినారు 1996లో ఉపాధ్యాయ పదవిని చేపట్టిన నెహ్రూ ఎన్నో వడుదుడుకులని ఎదుర్కొని సామాజిక కార్యక్రమాలలో పాల్గొని తన ఉద్యోగం రాకముందే పలువురి ఉద్యోగాల కోసం పోరాటం చేసి 400 మందికి డీఎస్సీలో ఉద్యోగ ఉన్నతి కల్పించడంలో ముందడుగు వేసినారు ఆనాటి ప్రభుత్వాలు ఉపాధ్యాయ పోస్టుల డిఎస్సీ నోటిఫికేషన్కు వెనుక ముందు ఆడుతున్న తరుణంలో ఉద్యమ బాట బట్టి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకై బాటలు వేసినారు పుట్టుకతోనే సామాజిక సేవా గుణంతో వచ్చే ఆనవాయితీగా తల్లిదండ్రుల నుండి వచ్చిన తెగువ ఉద్యమ భావుటకు నాంది పలికింది ఆనాటి నుండి నేటి వరకు తాను ఉద్యోగ చేస్తూనే సామాజిక కార్యక్రమాల పట్ల మంత్రముగ్ధుడై నిరుద్యోగ యువతకై తన వంతు బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినాడు తల్లిదండ్రుల రక్షణ కరువైన తన చిన్నాన్న పెద్దనాన్న కుమారులతో సలహాతో మక్కువని దీక్షతో ఉద్యోగం సాధించి తన చిరకాల కోరికను నెరవేర్చుకున్నాడు అంతటితో ఆగకుండా ఉద్యమ బాటలో ఉపాధ్యాయ జేఏసీ లో ప్రధాన పాత్ర పోషించి ఉపాధ్యాయ ఉద్యమ పట్ల ప్రధమ భూమికను పోషించినాడు తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో మైలురాళ్లు అన్నింటిని అధిగమించి 1997 ఆగస్టు 14న ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి సుదీర్ఘంగా 28 సంవత్సరాలు ఏజెన్సీ లతో పాటు జిల్లాలో పలు గ్రామాలలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి నేడు ఉద్యోగ విరమణ చేయటం తోటి ఉపాధ్యాయులను వదిలిపెట్టి వెళుతున్నందుకు ఎంతో బాధగా ఉందని వాపోయిన ఎంతోమంది విద్యార్థులను ఓనమాలతో తీర్చిదిద్ది ప్రయోజకులుగా చేసిన ఘనత కత్తి నెహ్రూ గౌడ్ కి ఉన్నది ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే సామాజిక మధ్యమ సేవలలో పాల్గొని పలువురి ప్రశంసలు కూడా అందుకోవడం జరిగింది ఇలాంటి ఉపాధ్యాయులు బడులను వదిలి వెళ్ళటం చాలా బాధాకరమని కత్తి నెహ్రూ గౌడ్ సేవలను ఇప్పటివరకు చేసినవి తక్కువని ఇకనుంచి ఉపాధ్యాయుల ఔన్నత్యానికి ఉపాధ్యాయుల ఒడిదుడుకుల ఉద్యమాలకు తమ వంతు సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తమ పదవి విరమణ మహోత్సవానికి వచ్చిన తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమోహన్, పైనంపల్లి హెడ్మాస్టర్ పార్థసారథి, పి ఆర్ టి యు స్టేట్ బాధ్యులు హుస్సేన్, తిరుమలాయపాలెం యుటీఎఫ్ అధ్యక్షులు కేశ్య, టీపీటీఎఫ్ అధ్యక్షులు వెంకట రాములు, యుటిఎఫ్ కార్యదర్శి రవిబాబు, హై స్కూలు, ప్రైమరీ హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సార్ చెప్పండి భద్రకాళి, రాజు, నాగేశ్వరి, సుల్తానా, మరియు మిత్రులు మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## శిక్షల శాతం పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలి

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాథన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహారించాలి ఆదేశించారు. నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారుల పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, పనితీరును సమీక్షించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలన్నారు. అదేవిధంగా, నేర పరిశోధనలు, అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన, నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనం మరియు నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తు, సమాచారం, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతను పెంపొందించే ప్రయత్నంలో, చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం, అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. "ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపిణి సమయంలో సమస్యలు తల్లెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్సై లు పాలొన్నారు.

## ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల



అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ, సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్




స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు, జక్కంపూడి రాజా ఇంటి వద్ద నాయకులను అడ్డగించిన పోలీసులు

రోడ్డు మీదనే బైఠాయించి నిరసన తెలియజేసిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కే.): 'ఛలో గవర్నమెంట్ కాలేజ్' కార్యక్రమంలో భాగంగా జక్కంపూడి రాజా ఇంటి వద్ద నుంచి బయలుదేరిన ఆ పార్టీ సీనియర్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్ ని, అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకురాలు శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మిని, యువ నాయకులు జక్కంపూడి గణేష్న, గూడూరి శ్రీనివాస్ని , సత్తి సూర్యనారాయణ రెడ్డని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రమేష్ని, నందెపు శ్రీనివాస్ ని, మేడపాటి షర్మిల రెడ్డి, పోలు విజయలక్ష్మిని పోలీసులు అడ్డుకొన్నారు. ముందుకు కదలనివ్వని నేపథ్యంలో జక్కంపూడి రాజా ఇంటి వద్దనే రోడ్డుపైన బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువజన మరియు విద్యార్థి విభాగాల వారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికను నిర్మూలిస్తాం

### మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది

### హైటెక్ సిటీలో ఇందిరా మహిళా శక్తి బజార్ సలహాలోనే హైదరాబాదులో మరిన్ని స్థలాలను మహిళా సంఘాలకు కేటాయిస్తాం

### సారస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క

హైదరాబాద్,సెప్టెంబర్19(నేటి శుభోదయ): ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం,మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది అని మంత్రి సీతక్క స్పష్టం



చేశారు.హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ,వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి,సెర్ప్ సీఈవో దివ్య




దేవరాజన్,అదనపు సీఈవో కాత్యాయిని,స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, డబ్ల్యూ ఈ-హబ్ హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు.సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా,డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర,పోరాటాలకు చెందిన కళారూపాలు,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు.సరస్ మేళా ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ..మంత్రి సీతక్క హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు,ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు.మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని,అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు.చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని,నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని,ఆరు నెలల్లో రూ.15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు.సోలార్ పవర్ ప్రాజెక్టులు,పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని,మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం,సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి,మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు.బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని,మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు.ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.




# నరమేధమే ఇజ్రాయెల్‌కు ఆమోదమా!



గాజాలో ఇజ్రాయెల్ దారుణ మారణహోమానికి అగ్రనాయకులే ఆజ్యం పోస్తున్నారని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి కమిషన్ మంగళవారం వెలువరించిన 72 పేజీల నివేదికలో అనేక వాస్తవాలు బయటపడ్డాయి. పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా చేయడమేకాక సామూహిక హత్యాకాండకు పాల్పడుతోందని నివేదిక స్పష్టం చేసింది. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత 1948లో ఐక్యరాజ్యసమితి జర్మనీలో హిట్లర్ ఊచకోతలను ప్రామాణికంగా తీసుకొని 'సామూహిక హత్యాకాండ' అంటే ఏమిటో నిర్వచించింది. దీనినే జీనోసైడ్ కన్వెన్షన్ (జాతి నిర్మూలన నివారణ సదస్సు)అని పిలుస్తారు. ఈ కన్వెన్షన్‌లో సూచించిన నిబంధనలు ప్రకారం సామూహిక మారణ కాండను తీవ్ర నేరంగా పరిగణిస్తారు. నాజీ జర్మనీలో హిట్లర్ 60 లక్షల మంది యూదులను గ్యాస్ ఛాంబర్‌లో పెట్టి ఊచకోత కోసిన మారణకాండ చరిత్రలో మరువరాని తీవ్ర విషాద ఘట్టం. అదే విధంగా ఇప్పుడు ఇజ్రాయెల్ 2023 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు 1948 జీనోసైడ్ కన్వెన్షన్‌లోని అయిదు మారణకాండ చర్యల్లో నాలుగింటికి పాల్పడిందని ఐరాస కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదిక హమాస్ తయారు చేసిన అబద్ధాల పుట్టగా ఇజ్రాయెల్ కొట్టిపారేయడం మామూలే. కొన్ని వేల బతుకుల చితిమంటలతో ఓవైపు ఇజ్రాయెల్, మరోవైపు పరోక్షంగా అమెరికా చలి కాచుకుంటున్నాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ట్రంప్ కనుసన్నల్లో మసలే అత్యంత సన్నిహితుడే. ట్రంప్ గట్టిగా తలంచుకుంటే ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపించగలరు. కానీ అలా ప్రయత్నించకుండా కొనసాగింప చేయడమే ట్రంప్ వ్యూహం. కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదన ప్రకారం ఇటీవల దోహ లో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు చర్చలు సాగించారు. ఈ చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిందంటే ట్రంప్ ప్రతిపాదన బేఖాతరు చేసినట్టే. ఖతార్ తనకు ముఖ్యమైన మిత్రదేశమని దానిపై దుందుడుకుగా వ్యవహరించవద్దని ట్రంప్ హెచ్చరించడం కేవలం కంటితుడుపే. ఖతార్‌పై ఇజ్రాయెల్ గతవారం మెరుపుదాడులు చేసి హమాస్ ముఖ్య నేతలను హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల సంగతి ఖతార్‌కు తెలియకుండా అశ్వత్థామ హతః కుంజరః అన్నట్టు అమెరికా వ్యవహరించడం ఎవరికి తెలియనిది కాదు. తాము ముందుగానే సమాచారం ఖతార్‌కు అందించామని ట్రంప్ సన్నాయి నొక్కులు నొక్కడంలో చెప్పలేదనే సంగతి బయటపడింది. ఇజ్రాయెల్ దాడిపై ఆగ్రహంతో ఉన్న ఖతార్ పాలక వర్గాలను ఓదార్చడానికి ఇజ్రాయెల్ నుంచే అమెరికా రక్షణ మంత్రి మార్కొరూబియో వెళుతుండడం, అంతకు ముందు ఇజ్రాయెల్ నెతన్యాహుతో తానతందాన అంటూ హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాల్సిందేనంటూ వంతపాడడం దేనికి సంకేతం ? హమాస్ చెరలో బందీలుగా ఉన్న మిగతా 48 మందిని విడిపించుకోడానికి హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్షమని ఇజ్రాయెల్ బాహటంగా ప్రకటిస్తోంది. ఇజ్రాయెల్ యుద్ధాన్ని ముగించి వైదొలిగితే కాని తాము బందీలను విడిచిపెట్టేది లేదని హమాస్ కరాఖండీగా చెబుతోంది. కొండలు కొండలు ఢీకొని గొర్రె పిల్లలు చనిపోయినట్టు ఇరువర్గాల భీషణ ప్రతిజ్ఞలకు అభమూ శుభమూ తెలియని కొన్ని వేల మంది సామాన్య పౌరులు రాలిపోతున్నారు. వీరిలో ఎక్కువ శాతం మహిళలు, చిన్నారులే. పాలస్తీనా ఆరోగ్యశాఖ వివరాల ప్రకారం 2023 అక్టోబర్ 7 నుంచి 65 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో హమాస్‌కు చెందిన వారు ఎంతమంది ఉన్నారో తెలీదు. అక్టోబర్ 7 దాడులకు ముందునుంచే ఇజ్రాయెల్ పాలస్తీనాలోకి సరకులు అనుమతించకుండా అడ్డుకుంటోందని, హమాస్ దాడి తర్వాత జీవనాధార అవసరాలను కూడా నిలిపివేయడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని నివేదిక వెల్లడించింది. హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు 2023 అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై దాడులు చేయడంతో గాజాలో యుద్ధం మొదలైంది. దాదాపు 1200 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 251 మంది హమాస్ బందీలయ్యారు. ఖతార్ తదితర వర్గాల మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ సమయంలో చాలా మంది బందీలు విడుదలయ్యారు. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో 64,871 మంది పాలస్తీనియన్లు బలైపోయారు. మృతుల్లో సగానికి సగం మంది మహిళలు, చిన్నారులే అని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు మంగళవారం ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడైన తరుణంలోనే మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ బలగాలు నేరుగా భూతల దాడులకు దిగడంతో వేలాది మంది ప్రాణభయంతో పాలస్తీనాను విడిచిపెట్టి పారిపోతున్నారు. గాజాలో తాజాగా జరిగిన దాడుల్లో 34 మంది మృతి చెందారు. గాజా సిటీలో దాదాపు మూడు వేల మంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నారన్న అంచనాతో ప్రతి అంగుళం గాలిస్తున్నారు. ఇజ్రాయెల్ ఆపరేషన్‌కు ముందు గాజాలో దాదాపు 10 లక్షల మంది పాలస్తీనా వాసులు ఉండేవారు. ఇప్పటివరకు 3.5 లక్షల మంది నగరం విడిచి వెళ్లిపోయారని ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం గత నెలలో 2.20 లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఉత్తర గాజా నుంచి తరలి వెళ్లినట్టు తేలింది. ఇదిలా ఉండగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80 వ వార్షికోత్సవ వేడుకల రెండో విడత ఉన్నత స్థాయి సమావేశాలు ఈనెల 23 నుంచి న్యూయార్క్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా యూరప్ దేశాలు పాలస్తీనాను ఒక సర్వ స్వతంత్ర, సార్వభౌమాధికార దేశంగా గుర్తించనుండటం పాలస్తీనా ప్రజల అస్తిత్వానికి రక్షణ కల్పించడమే.

# పంట వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు బుధవారం (17.9.25) కీలక వ్యాఖ్యలు చేసింది. ఏటా శీతాకాలంలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరడానికి పంటవ్యర్థాల దహనమే ప్రధాన కారణమన్న వాదనలు వస్తున్న నేపథ్యంలో దీనికి పాల్పడుతున్న కొంత మందిని ఎందుకు జైలుకు పంపకూడదని పంజాబ్ ప్రభుత్వాన్ని నిలదీసింది. అలాగే ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల కాలుష్య నియంత్రణ బోర్డుల్లో ఖాళీలను మూడు నెలల్లోగా భర్తీ చేయాలని ఆదేశించింది. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో రైతులు తదుపరి సాగు కోసం పొలాలను చదును చేయడానికి వాడుకలో ఉన్న వ్యవసాయ వ్యర్థాలను తగులబెడుతుంటారు. పర్యావరణ పరిరక్షణ చట్టం కింద పంటలు కాల్చడం నిషేధంలోకి వస్తుంది. అయితే దీనికింద రైతులను అరెస్ట్ చేస్తే రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పంజాబ్ ప్రభుత్వం వెనక్కు తగ్గింది. దీన్ని కూడా సుప్రీం కోర్టు తప్పుపట్టింది. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశం ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడానికి దూరంగా ఉంటారని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారు కాబట్టి వారు ప్రత్యేకమైన వారని, అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని నిలదీసింది. ఏటా ఈ సీజన్‌లో పంట వ్యర్థాల దహనం తీవ్ర సమస్యగా వేధిస్తోంది. చలిని తట్టుకోవడానికి చలిమంటలు వేయడం, పంట పూర్తయిన తరువాత వ్యర్థాలను దగ్ధం చేయడం, వాహనాల నుంచి లేచే దుమ్ము ధూళి, ఇవన్నీ ఉత్తరాది నగరాలకు ముఖ్యంగా ఢిల్లీ నగరానికి తీరని సమస్యలుగా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత ఏడాది ఒక్క పంజాబ్ లోనే సెప్టెంబర్ అక్టోబర్ మధ్య కాలంలో 26 వేలకు పైగా పంట దహనాలు జరిగాయంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉంటుందో ఆలోచించవచ్చు. ప్రపంచం లోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియా నగరాలే. అవి లాహోర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల్లోని పొలిమేరల్లోని పొలాల్లో పంట వ్యర్థాలను విపరీతంగా దగ్ధం చేస్తుంటారు. ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగ మసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతుంది. దీంతో గాలి వేగం తగ్గిపోవడమే కాక, వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతుంది. సుదీర్ఘకాలం ఈ కాలుష్యాలు గాలిలో నిండి ఉండడంతో గాలి నాణ్యత క్షీణిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాయు కాలుష్యం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు, గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధులకు దోహదం చేస్తోందని చెబుతున్నారు. కేవలం వాయు కాలుష్యం వల్లనే 2019 లో దాదాపు 1.67 మిలియన్ మంది అకాల మరణానికి బలయ్యారని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. వాయు నాణ్యతలో పరమ అధ్వాన దేశాల జాబితాలో భారత్ 8వ ర్యాంకులో ఉందని స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ గత ఏడాది తన వార్షిక నివేదికలో వెల్లడించింది. వాహనాలు, పరిశ్రమలనుంచి వచ్చే కాలుష్యాలు కూడా 85 నుంచి 94 శాతం వరకు ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యంతో వాతావరణ మార్పు సంభవించి 2030 నాటికి కార్మికుల పని గంటలు కోల్పోయి, 4.5% వరకు దేశ జిడిపి తగ్గుతుందని రిజర్వుబ్యాంకు గతేడాది వెల్లడించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. ఉత్పత్తి సంస్థలు మూతపడి, నిర్మాణ, సేవా రంగాలు సరిగ్గా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజలు ఏదైనా కొనుగోలు చేయడానికి బయటకు రాలేరని ఆ నివేదిక వివరించింది. వాయు కాలుష్యం వల్ల భారత్‌లో ఏటా 95 బిలియన్ డాలర్ల విలువైన వ్యాపారాలు మూతపడతాయని డాల్బెర్గ్ నివేదిక అంచనా వేసింది. ఏ నగరంలోనైనా పి.ఎం 2.5 కాలుష్య స్థాయిని మించి ఉంటే ఆ నగరంలోని తలసరి ఆదాయంలో నష్టం ఎక్కువగానే ఉంటుంది. 'జాతీయ స్వచ్ఛమైన గాలి' అన్న లక్షంతో 2019 లో భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2024 నాటికి పిఎం 2.5 కాలుష్య స్థాయిలను 20 నుంచి 30 శాతానికి తగ్గించాలని లక్షంగా పెట్టుకున్నా అది ఇంకా నెరవేరలేదు. పంట వ్యర్థాల దహనాన్ని అరికట్టడానికి ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. పంట వ్యర్థాలను వేరు చేయడానికి హ్యాపీ సీడర్ అనే యంత్రాలను వినియోగించవచ్చు. ఇది పొలాల నుంచి వ్యర్థాలను వేరు చేస్తూనే తదుపరి పంట విత్తనాలను కూడా నాటుతుంది. ఆ వ్యర్థాలను పొలంలోనే నశింప చేస్తుంది. పంట వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చు. ఈ వ్యర్థాల నుంచి వెలువడే మెథేన్‌ను పరిశ్రమలకు వాడుకోవచ్చు. అయితే ఈమేరకు సాంకేతిక యంత్రాంగం అవసరమవుతుంది. బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పంట వ్యర్థాలను వాటికి ముడి పదార్థంగా వినియోగించవచ్చు. పంట వ్యర్థాలు ప్రయోజనకరంగా మారాలంటే ప్రభుత్వ పరంగా తగిన ప్రణాళికలు అవసరమవుతాయి. పంటలన్నిటిలో వరిగడ్డి వ్యర్థాలు భారీగా ఉంటాయి. వరికి బదులు ఇతర పంటల సాగుకు రైతులను మళ్లించడానికి హర్యానా ప్రభుత్వం ఎకరాకు రూ. 7000ను రైతులకు ప్రోత్సాహకంగా అందిస్తోంది. దీంతోపాటు వరిగడ్డి నిర్వహణకు అదనంగా ఎకరానికి మరో రూ. 1000 అందిస్తోంది. రానున్న రెండు మూడేళ్లలో వరిగడ్డి వ్యర్థాల దగ్ధాలను పూర్తిగా నివారిస్తామని హర్యానా ప్రభుత్వం చెబుతోంది. పంట వ్యర్థాల నివారణ, నిర్వహణ కోసం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ గత ఏడాది రూ. 3333 కోట్లను హర్యానా, పంజాబ్ రాష్ట్రాలకు కేటాయించింది. ఈ మొత్తంలో పంజాబ్‌కు రూ. 1531 కోట్లు, హర్యానాకు రూ. 1006 కోట్లు చెందాయి. పంట వ్యర్థాల దగ్ధాల నివారణకు పంజాబ్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా మిగతా రాష్ట్రాల కన్నా పంజాబ్‌లోనే పంట వర్థాల దహనాలు అత్యధికంగా 64% వరకు జరుగుతుండడం చర్చనీయాంశం అవుతోంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620